నమస్తే తెలంగాణ
వికారాబాద్
వాతావరణం
గరిష్ఠం 29.4°
కనిష్ఠం 13.1°
శుక్రవారం 5, జనవరి 2018 ntnews.com ntvikarabad.com పేజీలు : 16

కాంగ్రెస్‌ది ఓట్ల రాజకీయం



తాండూరులో నిర్వహించిన టీఆర్ఎస్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

- ఆ పార్టీ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు
- వారు ఎన్నికలప్పుడే ప్రజల ముందు వాలుతారు
- అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్
- 24 గంటల నిరంతర ఉచిత కరెంటు దేశానికే ఆదర్శం
- ప్రభుత్వ పథకాలపై టీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలి
- తాండూరు నియోజకవర్గం టీఆర్ఎస్ కార్యకరల సమావేశంలో రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

16

రియల్‌కు రెక్కలు

- జిల్లాలో ఊపందుకున్న రియల్ భూం
- ఎకరం రూ.కోటిపైనే పలుకుతున్న భూములు
- వికారాబాద్, పరిగి సమీపంలో ఆకాశాన్నంటిన ధరలు
- తాండూరులో ఓఆర్ఆర్ సమీపంలో భారీగా రేట్లు
- గ్రామాల్లో 10 నుంచి రూ.15 లక్షలకు పెరిగిన ధరలు
- వెంచర్లుగా మారుతున్న వ్యవసాయ భూములు





వికారాబాద్ పట్టణ పరిధిలో వెలసిన వెంచర్లు

సెంటర్‌స్ప్రెడ్‌లో...

జిల్లాలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకోవడంతో రేట్లు భారీగా పెరిగాయి. జిల్లా కేంద్రం వికారాబాద్ పరిసరాల్లో ఎకరం భూమి ధర గతంలో రూ. 10లక్షలలోపు ఉండగా, ప్రస్తుతం రూ. కోటికి పైగా పలుకుతున్నది. అంతేకాకుండా గ్రామాల్లోనూ వ్యవసాయ భూముల ధరలు సైతం అమాంతం పెరిగిపోయాయి. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిని పెంచేందుకు కూడా ప్రభుత్వం నిర్ణయించడంతో తాండూరు, వికారాబాద్ మున్సిపాలిటీల పరిధి ఐదు కిలోమీటర్ల మేర పెరుగనున్న దృష్ట్యా సమీప గ్రామాల్లోనూ భూముల విలువ ఒక్కసారిగా పెరిగింది. ఇక భూముల క్రయవిక్రయాలు అంతగా జరుగనప్పటికీ ధరల జోరు మాత్రం పెరిగింది. ఇక తాండూరు పట్టణానికి ఔటర్ రింగ్‌రోడ్డు మంజూరైన నేపథ్యంలో సమీప ప్రాంతాల్లో గతంలో రూ.10 లక్షలుగా ఉన్న భూముల ధర లు ప్రస్తుతం రూ.30 లక్షలకు పెంచేశారు. గ్రామాల్లోనైతే ఎకరాకు రూ.10 లక్షల వరకు పలుకుతుండడం గమనార్హం. జిల్లాలో నిన్నమొన్నటి వరకు ఎకరానికి రూ.5 లక్షలలోపు ఉండగా, ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లో భారీగా పెరిగాయి. చాలా వరకు వ్యవసాయ భూములు వెంచర్లుగా మారడంతో సాగు తగ్గే పరిస్థితి నెలకొంది. రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇప్పుడు ఆ భూముల ధరలను అమాంతం పెంచేశారు.

- వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ అన్నపూర్ణ

శాంతి భద్రతల్లో భాగమే
కమ్యూనిటీ పోలీసింగ్

- మరింత పటిష్టం చేసి.. ప్రజలకు చేరువవుతాం
- రాష్ట్రంలోనే మొదటగా జిల్లాలో ప్రారంభం
- విద్యార్థులను వలంటీర్స్‌గా నియమిస్తున్నాం
- ప్రత్యేక శిక్షణతో పాటు డ్రెస్‌కోడ్ ఇచ్చి పోలీసులతో సమానంగా విధుల్లో భాగస్వాములను చేస్తాం
- సామాజిక సమస్యలపై అవగాహన కల్పిస్తాం
- సీపీవో వలంటీర్ల అవగాహన కార్యక్రమంలో ఎస్పీ అన్నపూర్ణ

2

జిల్లాలో పర్యటించనున్న
డీజీపీ మహేందర్‌రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ : రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. డీజీపీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా రేపు లేదా వచ్చే వారం జిల్లాకు రానున్నట్లు తెలిసింది. డీజీపీ రానున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దే పనిలో పోలీస్ యంత్రాంగం నిమగ్నమైంది. పర్యటనలో భాగంగా జిల్లాలో పోలీసుల పనితీరుతో పాటు నేరాల నియంత్రణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలను డీజీపీ మహేందర్‌రెడ్డి అడిగి తెలుసుకోనున్నారు. అయితే పోలీస్ బాస్ వస్తున్న దృష్ట్యా ఆ శాఖకు సంబంధించిన పలు కార్యక్రమాలను ప్రారంభించేందుకు ఎస్పీ టి.అన్నపూర్ణ, ఏఎస్పీ నర్సింలు ఆధ్వర్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సైబర్ ల్యాబ్‌తో పాటు భరోసా కేంద్రాన్ని, గెస్ట్‌హౌస్, కల్యాణ మండపాన్ని, జిల్లాలోని అన్ని పట్టణాల్లో ప్రధాన కూడళ్లల్లో ఎస్పీ కార్యాలయం నుంచే నిఘా పెట్టేందు కుగాను ఏర్పాటు చేసిన సీసీ కెమెరా కార్యాలయాన్ని కూడా డీజీపీ మహేందర్‌రెడ్డి ప్రారంభించనున్నారు.

మహిళల కోసం చట్టాలున్నా.. అఘాయిత్యాలు ఆగడం లేదు



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ త్రిపురాన వెంకటరత్నం

- మహిళల భద్రతకు ఎన్నో చట్టాలు ఉన్నాయి
- అయినా కట్నాలు తీసుకోవడం మానడం లేదు
- వరకట్న వేధింపుల మరణాలు .. చిన్నారుల నుంచి వృద్ధురాలి వరకు అత్యాచారాలు ఆగడం లేదు
- అన్నిరంగాల్లో మహిళా ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యం కరువు
- చట్టాలపై మహిళలకు అవగాహన సదస్సులో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వెంకటరత్నం

2

మహిళల కోసం చట్టాలున్నా.. అఘాయిత్యాలు ఆగడం లేదు..!

- కట్నాలు తీసుకోవడం మానడం లేదు
- వరకట్న వేధింపుల మరణాలు.. చిన్నారుల నుంచి వృద్ధురాలి వరకు అత్యాచారాలు ఆగడం లేదు
- అన్నిరంగాల్లో మహిళా ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యం కరువు
- చట్టాలపై మహిళలకు అవగాహన సదస్సులో రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ వెంకటరత్నం

వికారాబాద్ రూరల్: దేశంలో మహిళాభివృద్ధి, సంక్షేమం,రక్షణ కోసం ఎన్నో చట్టాలున్నాయని, కొత్త చట్టాలు అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ త్రిపురనేని వెంకటరత్న అన్నారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తీసుకువచ్చినా అవి నేటికీ అమలులో లేవన్నారు. 2013 సంవత్సరంలో నిర్భయ చట్టం, లైంగిక వేధింపుల చట్టాలు అమల్లోకి వచ్చాయన్నారు. దేశంలో చట్టాలు ఉన్నప్పటికీ మహిళల భద్రత మాత్రం ప్రశ్నార్ధకంగా ఉందన్నారు. మహిళలు గర్భం దాల్చినప్పుడు కడుపులో ఉన్న పిండం ఆడపిల్ల అయితే పురిట్లోనే పీక పిసికేయడం, చెత్త తొట్టిల్లో పారవేయడం లాంటివి రోజుకు ఎన్నో జరుగుతున్నాయి. లింగ నిర్ధారణ పరిక్షలు చేయడం చట్టరీత్యా నేరమని తెలిసినా అవగాహన లేని మహిళలు పరిక్షలు చేసుకుని ఆడ, మగ అని తెలుసుకుంటున్నారు. 2006 సంవత్సరంలో బాల్య వివాహాల నిర్మూలన చట్టం వచ్చినప్పటికీ నేటికీ హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో బాల్య వివాహాలు జరుగుతునే ఉన్నాయన్నారు. అందుకు పుట్టిన పిల్లలను సాకలేక, పెద్దయ్యాక పెండ్లిలకు కట్నకానుకలు ఇవ్వలేని వారు చిన్నతనంలోనే అమ్ముకుంటున్నారన్నారు. అత్యధికంగా తండాల్లో, మారుమూల పల్లెల్లో ఈ తంతు సాగుతున్నదన్నారు. 1993 సంవత్సరం ప్రాంతంలో తాండురు పరిధిలోని పెద్దేముల్ మండలంలో చిన్నపిల్లల క్రయవిక్రయాలు జోరుగా సాగుతున్న తరుణంలో అప్పట్లో పెద్ద అవగాహన సమావేశం నిర్వహించామని ఆమె గుర్తు చేశారు. వెనుకబడిన ప్రాంతాల్లో బాల్య వివాహాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. చాలా గ్రామాల్లో బాల్య వివాహం జరిగితే ఐసీడీఎస్ సిబ్బంది రెవెన్యూ, పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారు కిందిస్థాయిలో ఉన్న కానిస్టేబుల్‌ను పంపడంతో పెళ్లి చేయమని చిన్న ఒప్పంద పత్రం రాయించుకోవడం, బాల్య వివాహాలు ఆగకపోవడానికి కారణమవుతున్నాయని ఆమె తెలిపారు. ఏ గ్రామంలో బాల్య వివాహం జరిగితే అక్కడికి సబ్ఇన్స్‌పెక్టర్, తహసీల్దార్ వెళ్లి వెంటనే కేసులు నమోదు చేస్తే తప్ప బాల్య వివాహాలను ఆపలేమన్నారు. 2002 సంవత్సరం నుండి వివాహాల నమోదు చట్టం అమల్లో ఉన్నా ఏ ఒక్కరు పెండ్లిండ్లు చేసుకున్నట్లు రిజిస్ట్రేషన్ మాత్రం చేసుకోవడం లేదన్నారు. అందుకు పంచాయతీ కార్యదర్శుల వద్ద దరఖాస్తు ఫారాలు లేకపోవడం, పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించకపోవడం లాంటివి కూడా బాల్య వివాహాలు జరుగడానికి తావిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ వివాహ నమోదును తమ గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి వద్ద పూర్తి వివరాలతో నమోదు చేసుకుంటే ముడొంతులు బాల్య వివాహాలు అరికట్టవచ్చన్నారు. 1961 సంవత్సరంలోనే వరకట్నపు చట్టం అమల్లోకి వచ్చిందని, అయిన కట్నాలు ఇవ్వడం ఎవరైనా మానివేశారా అని ఆమె పేర్కొన్నారు. చట్టాలను పాటించకుండా ఉంటే చట్టాలు ఎలా ముందుకు సాగుతాయని ఆమె తెలిపారు. ప్రతి మహిళకు తండ్రి వాటాలో సగ భాగం ఆస్తిలో తీసుకునే హక్కును 1985లో తీసుకువచ్చారని ఆమె గుర్తు చేశారు. కాని పెండ్లి చేసే సమయంలో కొంత కట్నం ఇచ్చి ఆస్తి కోసం చట్టం ఉంది అనే విషయాన్ని కూడా మహిళలకు తెలియకుండా చేస్తున్నారని ఆమె తెలిపారు. మహిళలు పురుషులతో సమానమే అని ఆమె తెలిపారు. నేడు మహిళలు ఆర్థికరంగంలో ముందున్నారని చెప్పడంలో అతియోశక్తి లేదన్నారు. స్వయం సహాయ పొదుపు సంఘాల ద్వారా రుణాలు తీసుకువచ్చి భర్తకు తోడుగా నిలుస్తున్నారన్నారు. కాని దేశంలో మహిళలకు ఎక్కడా భద్రత లేదని, మతిస్థిమితం లేని మనుషులపై కూడా అత్యాచారాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. దేశంలో మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ ఉన్నప్పటికీ పదవులు ఆడవాళ్లకు, గౌరవాలు మాత్రం వారి భర్తలకు దక్కుతున్నాయని ఆమె తెలిపారు. అధికారులు మహిళా ప్రజాప్రతినిధులను గౌరవించాలని ఆమె తెలిపారు. నేడు దేశంలో 80శాతం మహిళా ప్రజాప్రతినిధుల కంటే వారి పంచ్ పతులు రాజ్యేమేలుతున్నారని ఆమె తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరావు మాట్లాడుతూ, ప్రతి తల్లిదండ్రులు చిన్న తనంలో బాలికలకు పెండిండ్లు చేయకుండా చదివించాలన్నారు. అపుడే మహిళా సాధికారిత సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ, ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. నేడు ఎంతో మంది మహిళలు గృహహింసలకు, వేధింపులకు గురవుతున్నారన్నారు. 19వ శతాబ్దంలోనే పునర్వివాహాల నుండి తలాక్ వరకు చట్టాలు ఉన్నాయన్నారు. ప్రతి నెల గ్రామాల్లో మహిళ సంఘాల సమావేశాల్లో మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పిస్తే నేరాలను అరికట్టవచ్చన్నారు. జిల్లా ఎస్పీ అన్నపూర్ణ మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా మహిళల భరోస సెంటరు కోసం రూ.35 లక్షల రూపాయలు వచ్చాయన్నారు. హైదరాబాద్ తర్వాత భరోస సెంటరు వికారాబాద్‌లో ఉందన్నారు. జిల్లాలో 450 కేసులను గుర్తించామని, వాటిని పరిష్కిరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం చైల్డ్‌లైన్,రెవెన్యూ, పోలీసుల సహకారంతో బాల్య వివాహాలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయన్నారు. ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ ముత్తహర్ షరీఫ్, మార్కెట్‌కమిటీ చైర్మన్ రాంచెంద్రారెడ్డి, శిశు సంక్షేమ శాఖ పీడి జోష్ణ, , ఎంపీడీవో సత్తయ్య, తహసీల్దార్ చిన్నప్పలనాయుడు, డీఎస్పీ శిరీష, ఐసీడీఎస్ సూర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మహిళలపై జరుగుతున్న ఆఘాయిత్యాలు, అత్యాచారాలు, గృహహింసలు, వాటి నివారణ కోసం ఉన్న చట్టాలపై ప్రదర్శనలు చూపించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరావు

శాంతి భద్రతల్లో భాగమే కమ్యూనిటీ పోలీసింగ్

- మరింత పటిష్టం చేసి.. ప్రజలకు చేరువవుతాం
- రాష్ట్రంలోనే మొదటగా జిల్లాలో ప్రారంభం
- విద్యార్థులను వలంటీర్స్‌గా నియమిస్తున్నాం
- ప్రత్యేక శిక్షణతో పాటు డ్రెస్‌కోడ్ ఇచ్చి పోలీసులతో సమానంగా విధుల్లో భాగస్వాములను చేస్తాం
- సామాజిక సమస్యలపై అవగాహన కల్పిస్తాం
- సీపీవో వలంటీర్ల అవగాహన కార్యక్రమంలో ఎస్పీ అన్నపూర్ణ



సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల విద్యార్థిని

వికారాబాద్, కలెక్టరేట్ : శాంతి భద్రతలలో భాగంగా కమ్యూనిటీ పోలీసింగ్‌ను పటిష్టం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అన్నపూర్ణ అన్నారు. గురువారం వికారాబాద్‌లో సీపీవో వలంటీర్స్‌కు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అన్నపూర్ణ మాట్లాడుతూ తెలంగాణ డీజీపీ సూచనల మేరకు పోలీసుల సేవలను ప్రజలకు మరింత చేరువ చేయుటకు కమ్యూనిటీ ఫ్రెండ్లీ పోలిసింగ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులో మండల పరిధిలో ఉన్న డిగ్రీ, జూనియర్ కళాశాలల 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులను కమ్యూనిటీ వాలంటీర్స్‌గా నియమించుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా పోలీస్ వారు నిర్వహిస్తున్న వివిధ విధులైన ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, ఐటీ సెల్, షీ టీం, బాల్య వివాహాల నివారణ కొరకు, రైతుల ఆత్మహత్యల నివారణ కొరకు చేపడుతున్న వివిధ కార్యక్రమాలు క్రైం, నైట్ బీట్స్, డే బీట్స్, బ్లూకోడ్స్, 100 డైల్స్, యోగా, కమ్యూనిటీ పోలీసింగ్ లాంటి తదితర అంశాలతో పోలీసులతో పాటు వీరు కూడా విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

సీపీవో ప్రాజెక్టును రాష్ట్రంలోనే మన వికారాబాద్ జిల్లాలో మొదటగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. వలంటీర్స్ అందరికీ ప్రత్యేక శిక్షణను ఇచ్చి, డ్రెస్ కోడ్‌తో ప్రతి రోజు వారానికి లేదా, నెలకు రెండు సార్లైనా పోలీసు వారు నిర్వహిస్తున్న విధులలో పాలు పంచుకోవాలన్నారు. బాల్య వివాహాల నివారణ, రైతు ఆత్మహత్యల నివారణ తదితర అంశాలపై వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములను చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. వలంటీర్స్ సహాయంతో కమ్యూనిటీ పోలీసింగ్ గురించి ప్రజలకు తెలియజేయాలని ఎస్పీ సూచించారు. అదే విధంగా కమ్యూనిటీ ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో వలంటీర్స్ ఆయా గ్రామాల్లోని డ్వాక్రా మహిళలు, ఎంజీవోఎస్, ఎంవీఎఫ్, చైల్డ్‌లైన్ మ్యారేజ్ సిబ్బంది పోలీస్ సిబ్బంది కలిసి ప్రతి గ్రామం నందు బాల్య వివాహాలపై పీవోసీ ఎస్‌వో, హ్యూమెన్ డెవలప్‌మెంట్ , పోలీస్ భరోసా, మహిళల సమస్యలు, చిన్నపిల్లల సమస్యలు, సోషల్ మీడియ మోసాలు, ఆత్మహత్యల నివారణ, యువతీ, యువకులకు చదువు ప్రాముఖ్యత వంటి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పోలీస్ పరంగా వారు పొందే సహాయ సహకారాల గురించి తెలియజేయాలన్నారు. ప్రజలను కూడా కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగస్వాములను చేయాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో పని చేసిన వలంటీర్స్‌కు బెస్టు కమ్యూనిటీ సర్టిఫికెట్‌ను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నర్సింహులు మాట్లాడుతూ కమ్యూనిటీ ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు అన్ని జిల్లాల యందు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు దగ్గరై చక్కటి సేవలు అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శిరీష, డీసీఆర్‌బీ ఎస్సై , ఇతర పోలీస్ సిబ్బంది, కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఎక్సైజ్ పోలీసులకు అవార్డులు

వికారాబాద్ రూరల్ : గుడుంబా, గంజాయి, మాదక ద్రవ్యాలను గ్రామాల్లో విస్తరించకుండా నియంత్రించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ పరిధిలోని పరిగి స్టేషన్ నుండి ఎస్సై ఎండి.షేక్అమీద్, తాండూరు స్టేషన్ నుండి కానిస్టేబుల్ కిషన్‌రావులకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తెలంగాణ స్టేట్ డైరెక్టర్ అకుంసబర్వాల్ అవార్డులు అందించినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వరప్రసాద్ తెలిపారు. ఈ అవార్డులు రాష్ట్ర వ్యాప్తంగా 100మంది పోలీస్ అధికారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు పొందిన గ్రహీతలు అవార్డులు అందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

నేడు యాలాల మండలస్థాయి అధికారులతో రివ్యూ సమావేశం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,నమస్తే తెలంగాణ: యాలాల మండల స్థాయి అధికారులతో మధ్యాహ్నం 2 గంటలకు అభివృద్ధి పనులపై రివ్యూ సమావేశం మండల పరిషత్తు కార్యాలయములో ఏర్పాటు చేసినట్లు సీనియర్ అసిస్టెంట్ నరేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అధికారులు తగు సమాచారంతో హాజరు కావాలని కోరారు.

సమావేశానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంతో పాటు సంగెంఖుర్దు, మల్‌రెడ్డి పల్లి గ్రామాల్లో శంఖుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.

లబ్ధిదారులకు సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి

వికారాబాద్, కలెక్టరేట్ : జిల్లాలో ప్రజలకు పంపిణీ చేసే రేషన్ సరుకులను లబ్దిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి తెలియజేశారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వికారాబాద్, నవాబుపేట, మర్పల్లి,కోట్‌పల్లి మండలాల రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల 16వ తేదీ నుండి 18వ తేదీలోపల ఆర్వో డీడీలు కట్టాలని ఆదేశించారు. కట్టిన వారికి తేదీ 18 నుండి 30 తేదీలలో గోదాముల నుండి రేషన్ సరుకులను రేషన్ షాపులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. లబ్దిదారులకు ప్రతి నెల 1 నుండి 15వ తేదీ వరకు సరుకుల పంపిణీ కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డీలర్లు తమకు ఎదురవుతున్న సమస్యలను జేసీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె స్పందించి త్వరలో ఇట్టి సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి పద్మజ, సివిల్ సప్లై మేనేజర్ ప్రవీణ్‌కుమార్, ఏఎస్‌వో నర్సింగ్‌రావు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ సంధ్యారాణి

వికారాబాద్

ntnews.com ntvikarabad.com

రేపు మండల సర్వసభ్య సమావేశం

నవాబుపేట :మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ పాండురంగా రెడ్డి అధ్యక్షతన ఈ నెల 6న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రమీల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డికి, జడ్పీ చైర్మన్ సునీతారెడ్డి, ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య, ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, నరేందర్‌రెడ్డి, శంభీపూర్ రాజు హాజరవుతున్నట్లు తెలిపారు. అందుకు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సంబంధిత అధికారులు సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఆమె కోరారు.

8 నుంచి జిల్లా స్థాయి టోర్నమెంట్

నవాబుపేట : మండల పరిధిలోని చిట్టిగిద్ద గ్రామంలో ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు విక్రంరెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు విష్ణుగౌడ్, దయానంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో క్రికెట్, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల క్రీడాకారులు క్రికెట్‌కు రూ.250, వాలీబాల్‌కు రూ.125లు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు 9866622261 నెంబరులో సంప్రదించాలన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై


ఎస్సై నగేశ్

నవాబుపేట : మండల పోలీసుస్టేషన్‌లో ఎస్సై నగేశ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్సై రవికుమార్ కరన్‌కోటకు బదిలీ చేయడంతో ఆయన స్థానంలో ఎస్పీ కార్యాలయంలో పని చేసిన నగేశ్‌ను నియమించారు. అయితే రవికుమార్ నగేశ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నగేశ్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు సక్రమంగా ఉన్నప్పుడు ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తారని, అందుకోసం ప్రజలు, ప్రజా ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని కోరారు. చట్టపరమైన ఏ సమస్య ఉత్పన్నమైనా నేరుగా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు.

దీక్షను విజయవంతం చేయండి

నవాబుపేట : గజ్వేల్ ఈ నెల 7న టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆయుత ధర్మ దీక్షను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు ముస్తాఫా అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయుత ధర్మ దీక్ష వాల్ పోస్టర్‌ను ఈవోఆర్డీ అనిత, మండల విద్యాధికారి గోపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముస్తాఫా మాట్లాడుతూ ఆయుత ధర్మ దీక్షకు మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షుడు నరేశ్, కోశాధికారి ఎం.ధన్‌రాజు, కార్యదర్శులు పాల్గొన్నారు.


వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

దేశ భవిష్యత్తును మార్చేది ఉపాధ్యాయులే..

ధారూరు: దేశ భవిష్యత్తును మార్చేది ఉపాధ్యాయులేనని ఎంపీపీ ఉమాపార్వతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆయుత ధర్మ దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానం అమలు కోసం పోరాటం చేస్తున్నారని, ఈ నెల 7న గజ్వేల్‌లో నిర్వహిస్తున్న ఆయుత ధర్మ దీక్ష విజయవంతమవుతుందన్నారు. పీఆర్టీ యూ మండల శాఖ అధ్యక్షుడు ఎస్.సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ దీక్షకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్.బాబుసింగ్, టీఎస్‌సీపీఎస్‌ఈయూ మండల శాఖ అధ్యక్షుడు ఎన్.గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, మండల పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల సీనియర్ ఉపాధ్యాయులు, సీపీఎస్ ఉపాధ్యాయులు, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.


అయుత ధర్మదీక్ష పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఉమాపార్వతి

ప్రజలకు అండగా ప్రభుత్వం

- అభివృద్ధికి అద్భుత పథకాలు
- ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకరావాలి
- ఎమ్మెల్యే సంజీవరావు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ


బాధితురాలికి చెక్కును అందజేస్తున్న సంజీవరావు

వికారాబాద్ టౌన్ : తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే బి.సంజీవరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, తప్పనిసరిగా పూర్తి సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి పనులను మన ప్రభుత్వం చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చి కొద్ది రోజుల్లోనే ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధికి అద్భుత పథకాలను అందించిన దాఖలాలు గత ప్రభుత్వాలకు లేదన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకరావాలన్నారు.

అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కింద వచ్చిన చెక్కులను 7 మందికి అందజేశారు. వారిలో శివారెడ్డిపేటకు చెందిన రవిశంకర్ భార్యకు రూ.26వేలు, మదన్‌పల్లి గ్రామానికి చెందిన గఫర్‌మియా రూ.20వేలు, ఖైరత్‌బేగంకు రూ.26వేలు, మోమిన్‌పేట మండలం ఎన్కెపల్లి గ్రామానికి చెందిన ప్రతాప్‌రెడ్డి రూ.60వేలు, ధారూరు మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బాలయ్యగౌడ్ రూ.26వేలు, వికారాబాద్ పట్టణానికి చెందిన శ్రీకాంత్‌కు రూ.26వేలు, ఉమనాతమ్‌కు రూ.16వేల చెక్కులను ఆయన అందజేయడం జరిగింది. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, దత్తు పాల్గొన్నారు.

నీటి నిల్వతో భూగర్భ జలాలు వృద్ధి


రైతులకు నీటి నిల్వ గుంతలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ధారూరు : నీటి నిల్వ గుంతలతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి ఆర్.రవినాథ్ అన్నారు. భూగర్భ జలాల వృద్ధి, నీటి లభ్యతపై ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన పథకం కింద మైలారం గ్రామ రైతులకు రెండు రోజులపాటు శిక్షణ ఇచ్చారు. రెండోవ రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా రైతులకు నీటి నిల్వ గుంతలపై క్షేత్రస్థాయి ప్రదర్శనను చేపట్టారు. క్షేత్రస్థాయి ప్రదర్శనలో భాగంగా తరిగోపుల గ్రామానికి చెందిన రైతులు రామకృష్ణ, జంగారెడ్డి పొలాల వద్ద తవ్విన నీటి నిల్వ గుంతల గురించి రైతులకు అవగాహన కల్పించారు. నీటి నిల్వ గుంతలను తవ్వుకోవడానికి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం రైతులకు అవకాశం కల్పిస్తున్నదని ఆ పథకం టీఏ భీమయ్య అన్నారు. జాబ్ కార్డులున్న రైతులు నీటి నిల్వ గుంతలు కావాలని దరఖాస్తు చేసుకుంటే క్షేత్ర స్థాయిలో పరిశీలించి నీటి నిల్వ గుంతలను తవ్వుకోవడానికి అనుమతులను ఇస్తామని తెలిపారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేసే పద్ధతుల గురించి రైతులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారిణి వై.లావణ్య, ఏఈఓలు సంజూరాథోడ్, హరిప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

కష్టజీవి..అలిసిపోయాడు...



ప్రస్తుత సమాజంలో చాలా మందికి రెక్కాడితే కానీ డొక్క ఆడని బతుకులు. గురువారం ఉదయం 11 గంటల ప్రాంతంలో బుగ్గరామేశ్వరం ఆలయం వైపు నుంచి కెరెళ్లి గ్రామానికి ఐస్‌క్రీమ్ అమ్మడానికి వెళ్లు అలిసిపోయి మార్గ మధ్యలో బండిని రోడ్డు పక్కన నిలిపి ఆ బండిపైనే నిద్రపోతున్న ఓ కష్టజీవిని చూసి వాహనదారులు, ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు.

– వికారాబాద్ టౌన్

ఉపాధ్యాయులకు రిజర్వు సెలవులను మంజూరు చేయాలి

ధారూరు : 2016 వేసవి సెలవుల్లో విధులను నిర్వర్తించిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం రిజర్వు సెలవులను మంజూరు చేయాలని పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు ఎస్.సతీష్‌కుమార్ అన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో ఎంపీపీ ఉమాపార్వతి, తహసీల్దార్ గాయత్రి, మండల విద్యాధికారి ఎన్.బాబుసింగ్, పీఆర్టీయూ బాధ్యులు గురువారం పీఆర్టీయూ 2018 క్యాలెండర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ బాధ్యులు మాట్లాడుతూ సర్వీస్ రూల్స్‌పై ఉన్న స్టేను తొలిగించి పదోన్నతులను ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పిల్లల ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర బాధ్యులు సి.బాలయ్య, వెంకటయ్య, జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు పాల్గొన్నారు.


ధారూరు : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఉమాపార్వతి, ఎంఈవో బాబుసింగ్


కోట్‌పల్లి : క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

కోట్‌పల్లి : పీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను బర్వాద్ పాఠశాలలో మండల ప్రధాన కార్యదర్శి విశ్వంపంతులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్టీయూ సంఘం విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తుందని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ద్వితీయ స్థానం



రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ 2018 పోటీలు గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఠాగూర్ స్టేడియంలో జరిగాయి. ఈ పోటీల్లో జిల్లా కేంద్రంలోని ఎల్ఐసీ కార్యాలయంలో క్లర్క్‌గా విధులు నిర్వహిస్తున్న సత్తయ్య 5 కి.మీ నడక పోటీలో పాల్గొని ద్వితీయ బహుమతి పొందారు. ఫిబ్రవరిలో ఢిల్లీలో జరిగే పోటీలకు సత్తయ్య ఎంపికయ్యారు.

– వికారాబాద్ టౌన్

విద్యార్థికి అభినందనలు


మనోజ్ఞను సన్మానిస్తున్న పాఠశాల డైరెక్టర్ నాగభూషణం, ఉపాధ్యాయులు


వికారాబాద్ టౌన్ : భారతీయ నృత్య ప్రదర్శనలో తృతీయ బహుమతి పొందిన వికారాబాద్‌లోని న్యూ నాగార్జున పాఠశాల విద్యార్థిని మనోజ్ఞను పాఠశాల డైరెక్టర్ నాగభూషణం గురువారం సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థి ఢిల్లీలో జాతీయ స్థాయిలో నిర్వహించిన భారతీయ నృత్య ప్రదర్శన పోటీల్లో గెలుపొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత నెల 29 నుంచి జనవరి 1వ తేదీ వరకు స్మృతి సంకలనం 2017 పేరుతో ఢిల్లీలో జాతీయ స్థాయిలో ప్రదర్శన నిర్వహించారన్నారు. ఈ ప్రదర్శనలో మా పాఠశాల విద్యార్థికి తృతీయ బహుమతి సాధించిందన్నారు. విద్యార్థులు విజయాలు సాధించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా ఎప్పటికప్పుడు ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ రామారావుజోషి, ఉపాధ్యాయులు, విద్యార్థిని తండ్రి వెంకటేశ్ ఉన్నారు.

NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



Continue From Dec 30th (2017)

24) (A): Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast , mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex , lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true , but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes , diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere
4) Both 1 &2

29) Select the correct option

I	II
a) Synapsis	1) Anaphase-II
b) Synthesis of RNA and protein	2) Zygotene
c) Action of enzyme recombinase	3) G2 – phase
d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
	5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5
3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms
4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H2S & CO2 to form carbohydrates , water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO2 into organic acid in night and releasing Co2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure

A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O2 & CO2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	2) Allergic reactions
c) Neutrophils	3) Responsible for immune response
d) Lymphocytes	4) Phagocytic cells
e) Monocytes	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II , and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
	q) Carries oxygenated blood from lungs
b) Inferior Vena Cava	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
c) Pulmonary Artery	
d) Pulmonary Vein	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

42) Match the columns

Column I	Column II
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosuria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood

A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation , that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc 4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber , the potential on the inner side of plasma membrane would change
1) First negative , then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative , then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin. This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3

ఉదా: A = {1, 2, 3, 4}, n = 3

A ఉపసమితుల సంఖ్య ={Ø, {1}, {2}, {3}, {1, 2}, {2, 3}, {1, 3}, {1, 2, 3}}

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1= 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = $2^n-2 = 2^3-2 = 6$

8. ఘాత సమితి

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

ఉదా:

A = {1, 2}

ఉపసమితుల సంఖ్య ={Ø , {1}, {2},{1, 2}}

P(A) = {Ø, {1}, {2}, {1, 2},

గమనిక: n(A) = x అయితే $[n(P(A))] = 2^x$

ఉదా:

n(A) = 2 అయితే $[n(P(A))] = 2^2 = 4$

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

తుల్యసమితులు అన్ని సమ సమితులేనా?

సమితులు-సంబంధాలు



- సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి

సునర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

ఉదా:

A= {2, 4, 6, 8}
K= {a, e, i, o, u}
R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. కింది వాటిలో ఏది సమితి?

ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు
బి. కొన్ని వాస్తవ సంఖ్యలు
సి. ఇండియాలోని అందమైన యువకులు
డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)

1. జాబితా రూపం/రోస్టర్ రూపం

- సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.

A= {a, e, i, o, u} – జాబితా రూపం/ రోస్టర్ రూపం
N = {1, 2, 3, 4, ...} – జాబితా రూపం

2. లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం

- సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:

A= {a, e, i, o, u} – జాబితా రూపం
A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం
N = {1, 2, 3, 4, ...}
N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:

- ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ∉ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: X ={1,2,3,4,5}

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా 3εX గా రాస్తాం.

3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా 6∉X గా రాస్తాం.

సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)

1. పరిమిత సమితి

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?

ఎ. A= $\{x/x\varepsilon Z, x^2 < 30\}$
బి. K= $\{x/x\varepsilon R, x^2 =1\}$
సి. R= {x/xεN, x+1=2}
డి. పైవన్నీ

సమాధానం: డి

2. అపరిమిత సమితి

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:

N ={1,2,3,4, ...}
Z = {.......–3, –2, –1, 0, 1, 2, 3, ...}
W = {0, 1, 2, 3, ...}

3. శూన్య సమితి

- మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని Ø, { } లతో సూచిస్తారు.

ఉదా:

1. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. {Ø} బి. {0} సి. Ø డి. పైవన్నీ

2. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}
బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}
సి. R= {x/x εN, x+2=2}
డి. పైవన్నీ

సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. ఏక మూలక సమితి

- ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.

ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}
బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {0}
సి. R= $\{x/x \varepsilon N, x^2=4\}$
డి. పైవన్నీ

సమాధానం:డి

2. విశ్వసమితి

- ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదా: μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}

A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. సమ సమితులు

- A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, Bలను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

ఉదా–1:

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}
B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}
C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ

- జాబితారూపం A = {f, o, l, w}
- జాబితారూపం B = {w, o, l, f}
- జాబితారూపం C = {f,o,w,l}

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా–2:

E = {a, e, i, o, u}
F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

వివరణ

E = {a, e, i, o, u}, F = {a, e, i, o, u}
E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4} అయితే n(A) =4

1. K = {1, 2, 2, 3, 3, 4} అయితే n(A) =?

సమాధానం: K = {1, 2, 3, 4} = n(A) =4

2. R= {x/x ε mathematics} అయితే n(A) =8

ప్రశ్నలు

1. n(Ø) =

ఎ. 0 బి. 1 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

2. V= {X/X εQ, 0<X<2} అయితే n(V) =?

సమాధానం: n(V) = ∞

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు

1. B = {X/X εN, X+4 = 2} అయితే n(B) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: బి

వివరణ

x+4 = 4 N = {1, 2, 3, ...}
0+4 = 4 but 0 ∉N
n(B) = 0

2. C = {X/X εW, X+4 = 4} అయితే n(C) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

వివరణ

x+4 = 4
0+4 = 4 so that 0εN
w = {0, 1, 2, 3 ....}
n(c) = 1

3. F = {X/X εIR, X2 = 1} అయితే n(F) =

ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

సమాధానం: బి

వివరణ

F = {x/x εIR, x2 = 1} – లాక్షణిక రూపం
1εIR , 12 = 1 ; –1εIR, (–1)2 = 1
F = {1, –1}
n(F) = 2

4. తుల్య సమితులు

బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571



- A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.
- అంటే A, B ల మధ్య అన్వేక సాదృశ్యం ఉండాలి.
- A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<———>B లేదా (A~B) తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4}, B = {a,b,c,d} అయితే n(A)=4, n(B) = 4

- n(A)= n(B)
- కావున A, Bలు తుల్య సమితులు.

A<———>B

గమనిక:

- సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. ఉప సమితి

- B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- దీనిని గుర్తు పరంగా B⊂A

ఉదా:

1. A = {1, 2, 3, 4,5, 6}, B = {2, 4, 6}
   B⊂A అవుతుంది.
2. B = {2, 4, 6}, B = {2, 4, 6}
   B⊂A

గమనిక:

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.
   A⊂A (పరావర్తన ధర్మం)
2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. క్రమోప సమితి

- B⊂A, B≠A అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:

A = {1, 2, 3, 4,5, 6}, B = {1, 3, 5}
B⊂A, B≠A

7. ఉన్నత సమితి

- B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా A⊃B అని రాస్తారు.

ఉదా:

1. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3}
   B⊃A, B≠A
   B, Aకు క్రమోప సమితి.
   A, Bకు ఉన్నత సమితి. A⊃B
2. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3, 4}
   B⊂A, B=A
   B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:

1. A⊂B, B⊂A అయితే A=B అవుతుంది. దీనినే ప్రతిసౌష్టవ ధర్మం అంటారు.
2. A⊂B, B⊂C అయితే A⊂C అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.
3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య =2^n
ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య = 2^n-1
iii. క్రమోప సమితుల సంఖ్య = 2^n-1
iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = 2^n-2

బ్యాంకు సేవలు ప్రతి గడపకు చేరాలి

- ప్రతి పైసా బ్యాంకు ద్వారానే చెల్లింపు
- హెచ్‌డీసీసీ అసిస్టెంట్ మేనేజర్ శిరీష



రైతులకు ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బషీరాబాద్: రైతులు నగదు రహిత లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని హైదరాబాద్(రంగారెడ్డి) జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ శిరీష పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నవాంద్గి సహకార సంఘం కార్యాలయంలో నాబార్డు ఆధ్వర్యంలో రైతులకు నగదు రహిత లావాదేవీలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం బ్యాంకింగ్ సేవలను ప్రతి గడపకు తీసుకపోవాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇక ముందు ప్రభుత్వం ఇచ్చే ప్రతి పైసా బ్యాంకు ద్వారానే వస్తుందని, రైతులకు పెట్టుబడి కోసం ఎకరాకు రూ. 4 వేలు కూడా ఖాతాలోనే జమ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రాయతీ డబ్బులు కూడా ఖాతాలోకే వస్తాయన్నారు. కావున ప్రతి ఒక్క రైతు ఏటీఎం కార్డు, రూపే కార్డుల గురించి తెలుసుకోవాలన్నారు.ఆన్‌లైన్‌లో సేవలు అందించేందుకే మైక్రో ఏటీఎం, రూపే కిసాన్ కార్డు, డిజిటల్ బ్యాంకింగ్, కేవైసీ వంటి సేవలను ప్రవేశ పెట్టిందన్నారు. మైక్రో ఏటీఎం ద్వారా నగదు డిపాజిట్, విత్‌డ్రా చేయడం, బిల్లులు చెల్లించడం, ఇతర బ్యాంకుల డెబిట్ కార్డు ద్వారా కూడా నగదు పంపడం, పొందడం వంటి అవకాశం ఉందని వివరించారు. రూపే కార్డు ద్వారా రైతుకు మంజూరైన అప్పును తెలుసుకోవడం, నగదు విత్ డ్రా చేయడం, ప్రభుత్వం విడుదల చేసిన వడ్డీ రాయితీని రూపే కిసాన్ కార్డు ద్వారా నగదు విత్ డ్రా చేయవచ్చని తెలిపారు. డిజిటల్ బ్యాంకింగ్‌తో బ్యాంకు ప్రతినిధుల అవసరం లేకుండానే ఎప్పుడు కావలిస్తే అప్పుడు డబ్బులు తీసుకోవచ్చని, ఎక్కడైనా బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహించుకునే అవకాశం ఉంటుందన్నారు. నగదు రహిత లావాదేవీలు భద్రంగా నిర్వహించుకోవచ్చని రైతులు వివరించారు. కావున రైతులు నగదు రహిత లావాదేవీలపై అవగాహన పెంచుకొని, ప్రభుత్వం అందించే రాయితీలను, పెట్టుబడి డబ్బులను పొందాలన్నారు. అంతకు ముందు రైతులకు నగదు రహిత లావాదేవీలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌డీసీసీ అసిస్టెంట్ మేనేజర్ అక్షిత్, డైరెక్టర్ వీరారెడ్డి, నవాంద్గి సహకారం సంఘం సీఈవో వెంకటయ్య,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సర్కార్: మంత్రి మహేందర్‌రెడ్డి



చెక్కును అందజేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

పెద్దేముల్: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా ఉంటున్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తట్టేపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. తట్టేపల్లి గ్రామానికి చెందిన ఎస్.మహదేవ్ ఏడాది క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు సహాయం కోసం ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. గురువారం తాండూరులో జరిగిన కార్యక్రమంలో మహదేవ్ భార్య సవితకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 60వేల చెక్కును మంత్రి అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, తట్టేపల్లి ఎంపీటీసీ లక్ష్మణ్‌యాదవ్, రాఘువేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

టిక్కెట్టు ఎవరైనా ఆశించవచ్చు: సబితా రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సబితారెడ్డి

తాండూరు రూరల్ : కాంగ్రెస్ పార్టీలో టిక్కెట్టు కోసం ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని మాజీ హోం మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూరు మండలం కోటబాసుపల్లి గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే టిక్కెట్ల విషయం ఎన్నికలు వచ్చినప్పుడు పార్టీ అధిష్టానం చేసుకుంటుందని తెలిపారు. పోటీ చేసేందుకు ఎవరైనా ఆసక్తి చూపవచ్చని తెలిపారు. తాండూరు, వికారాబాద్ నియోజకర్గాల్లో అంతర్గత కలహాలు ఉన్నాయనే ఓ ప్రశ్నకు పై విధంగా సమాధానం ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కొడంగల్ నియోజకర్గంలో ఖచ్చితంగా గెలుస్తామని మరో ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. మా పథకాలు ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిసున్నదని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సునీతాసంపత్, మాజీ చైర్మన్ విశ్వనాథ్‌గౌడ్, లక్ష్మారెడ్డి ఉన్నారు.

తల్లి వెంకటమ్మకు నివాళి

మాజీ హోం మంత్రి సబితాఇంద్రారెడ్డి తన తల్లి స్వర్గీయ వెంకటమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించారు. గురువారం తాండూరు మండలం కోటబాసుపల్లి గ్రామంలో తల్లి సమాధి వద్దకు కుటుంబ సభ్యులతో కలసి వచ్చారు. కొడుకు జి.నర్సింహారెడ్డి (బాబు)తోపాటు సుస్మితారెడ్డి, బంధువులు, స్నేహితులు, పలువురు గ్రామస్తులతో కలిసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాసంపత్, మాజీ చైర్మన్లు విశ్వనాథ్‌గౌడ్, లక్ష్మారెడ్డి, డీసీసీ ప్రధానకార్యదర్శి నయ్యూం(అప్పు), పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసచారి , పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ప్రథమ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని నివాసంలో అన్నదానం నిర్వహించారు.

మంద కృష్ణ మాదిగను విడుదల చేయాలి

తాండూరు రూరల్: ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు తాండూరు తహసీల్దార్ రాములుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 24 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నామని, అందుకు మంద కృష్ణ మాదిగ దీక్ష చేస్తే ప్రభుత్వం విఫలం చేసిందని తెలిపారు. శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తే ఉరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద్‌కుమార్ మాదిగ, యాలాల మండల ఇన్‌చార్జి ఎం.నర్సింహులు మాదిగ, బాల్‌రాజ్, రఘుపతి, జి.రమేష్, దావిత్, రాకేష్, జి.శ్రీనివాస్, గోరెప్ప, మల్లేష్, బాలప్ప, నర్సింహులు, కిష్టప్పలు ఉన్నారు.

రేషన్ సరుకుల కోసం బెన్నూర్ గ్రామస్తుల ఆందోళన



రేషన్ సరుకుల కోసం తహసీల్దార్‌కు మొరపెట్టుకున్న గ్రామస్తులు

యాలాల: రేషన్ సరుకుల కోసం బెన్నూర్ గ్రామస్తులు గురువారం మండల తహసీల్దార్ ముందు తమ గోడును వెళ్లబోసుకున్నారు. గత మూడు నెలలుగా రేషన్ సరుకులను డీలర్ భారతమ్మ సక్రమంగా ఇవ్వడంలేదని, దీంతో మూడు నెలలుగా పస్తులతో గడుపుతున్నామని పేర్కొన్నారు. ఇప్పుడు జనవరి కోటా మాత్రమే ఇస్తున్నదని, గత రెండు నెలలకు నవంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించిన సరుకులను ఇవ్వమంటే ఇవ్వడం లేదని లబ్ధిదారులు తహసీల్దార్‌కు తెలిపారు.

గత రెండు నెలల సరుకుల గురించి మాకు తెలియదని, మీరు ఎమ్మార్వోకు చెప్పండని పేర్కొనడంతో మేము ఇక్కడికి వచ్చినట్లు లబ్ధిదారులు తెలిపారు. దీంతో తహసీల్దార్ అశోక్‌కుమార్ లబ్ధిదారులతో మాట్లాడి డీలర్ ద్వారా వివరాలను తెలుసుకున్నారు. నవంబర్ నెల కోటా కొంత మందికి ఇవ్వడం జరిగిందని,మరి కొంత మందికి ఇవ్వాల్సి ఉందని అంతలోనే టైం అయిపోవడంవల్ల మిగిలిన సరుకులు తిరిగి వాపస్ ఇవ్వడం జరిగిందని డీలర్ పేర్కొన్నారు. దీంతో తహసీల్దార్ లబ్ధిదారులకు సర్ది చెప్పి ఇప్పుడు వచ్చిన సరుకులను తీసుకు వెళ్లండి నవంబర్ కోటా సరుకులను వచ్చిన తరువాత ఇప్పిస్తానని తెలిపారు. ఈ డీలర్ మాకు వద్దు ప్రతి నెల ఇలాగే సతాయిస్తున్నదని పేర్కొనడంతో తహసీల్దార్ ఆర్ఐ లలితను, వీఆర్వో రవికుమార్‌లను పంపించి సరుకులను పంపిణి చేయమని ఆదేశించారు. దీంతో డీలర్ ద్వారా సరుకులను పంపిణీ చేయించడంతో గొడవ సద్దుమణిగింది.

పేదలకు సేవ చేయడం అభినందనీయం

వివేక్ సేవా సమితి అధ్యక్షుడు మురళీకృష్ణ



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాండూరు రూరల్: పేదలకు సేవ చేయడం అభినందనీయమని వివేక్‌సేవా సమితీ అధ్యక్షులు మురళీకృష్ణ పేర్కొన్నారు. గురువారం తాండూరు మండలం వీర్‌శెట్టిపల్లి గ్రామంలో బీడే సంగప్ప,వీరమ్మ దంపతుల స్మారకార్థం 55 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 70 సంవత్సరాలు కావస్తున్నా, పేదల బతుకుల్లో మార్పులేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కోసం ఉడతా భక్తిగా బీడే నాగప్ప, బీడే వీరభద్రప్పలు తమ తల్లిదండ్రుల స్మారకార్థం గ్రామంలోని పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సమాజ సేవ కోసం యువత ముందుకు రావాల్సిన అవసరముందని పేర్కొన్నారు. నెల రోజుల్లో యంగ్‌లీడర్స్ ఆధ్వర్యంలో వివేకానంద స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వివేక్ సేవా సమితి ప్రధాన కార్యదర్శి యూ. రమేష్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పేరు మీద సేవ చేయడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన బీడే నాగప్ప, బీడే వీరభద్రప్పలకు వచ్చే పింఛన్ డబ్బులో నుంచి కొంత సేవా కార్యక్రమాలకు ఉపయోగించాలనుకోవడం హర్షించ దగ్గ విషయమన్నారు. ఉపాధ్యాయుడిగా పదవీ విమరణ పొంది బీడే వీరభద్రప్ప జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీడే వీరభద్రప్ప మాట్లాడుతూ స్వామి వివేకానందుని ఆశయాలను సాధించేందుకు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చా రు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

రేపటినుంచి ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

తాండూరు టౌన్: స్వామి వివేకానంద జయంతి (జనవరి 12)ను పురస్కరించుకొని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5 నుంచి 7వ తేదీ వరకు తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యువజన ఉత్సవాల్లో భాగంగా క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఏబీవీపీ తాండూరు పట్టణ అధ్యక్షుడు సీహెచ్ నరహరిరెడ్డి, నగర కార్యదర్శి నందీశ్వర్, బాగ్ కన్వీనర్ లక్ష్మీకాంత్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యువతలో ఉత్సాహం పెంచేందుకు అథ్లెటిక్స్, వాలీబాల్‌తో పాటు పలు వ్యక్తిగత, జట్టు పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యక్తిగత పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి నగదు రూ.2000, ద్వితీయ బహుమతి రూ. 1500, తృతీయ బహుమతి రూ. 1000 అందజేస్తామన్నారు. అదే విధంగా జట్టు పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి నగదు రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ. 5 వేలు అందజ్తేమన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఆధార్‌కార్డుతో వచ్చి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9492045339, 8886917904, 8919704582 నంబర్లకు ఫోన్ చేయాలని కోరారు. 6వ తేదీ శనివారం ఉదయం 9గంటలకు లక్ష్మీనారాయణపూర్ చౌరాస్తా నుంచి తాండూరు వరకు 5కే రన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. యువకులు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

యాంత్రిక జీవితానికి ఆధ్యాత్మిక చింతన అవసరం

వీరతపస్వి మునీంద్ర శివాచార్యస్వామి




బాలికకు శివదీక్షాధారణ ఇస్తున్న శివాచార్యస్వామి

బషీరాబాద్: నిరంతరం సంసారసాగరంలో మునిగి యాంత్రిక జీవనం కొనసాగిస్తున్న మానవునికి ఆధ్యాత్మిక చింతన ఆవశ్యకత చాలా అవసరమని వీరతపస్వి మునీంద్ర శివాచార్యస్వామి(కట్టిమని హీరెమఠ్ హల్‌కట్టి) అన్నారు. గురువారం నవాంద్గీ సంగమేశ్వర దేవాలయంలో శివస్వాములకు శివదీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాచారస్వామి శివస్వాములకు శివదీక్ష ఇచ్చారు. శివస్వాములను, ఆలయానికి వచ్చిన భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దీక్షాధారణ చేసిన స్వాములు నియమనిష్టలతో శాంతియుతంగా గడపాలన్నారు. శివదీక్షను స్వీకరించడం ద్వారా కులమతాలకు అతీతంగా తామంతా ఒక్కటేనని చాటి చెప్పవచ్చన్నారు. మనిషి శాంతియుత జీవితాన్ని గడిపినప్పుడే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతంగా ఉండవచ్చని సూచించారు. శివదీక్షాధారణతో కులమతాలకు అతీతంగా తామంతా ఒక్కటేనని చాటి చెప్పటానికే ఈ గంధపురంగు వస్త్రధారణ అని తెలిపారు. శివదీక్షాధారణ చేసిన శివస్వాములకు శంభులింగం అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

భయందోళనలో విద్యార్థులు

- శిథిలావస్థలో మధన్‌పల్లి ఉన్నత పాఠశాల
- 70 ఏండ్ల క్రితం నిర్మించి విద్య బోధన
- కొత్త భవనానికి రూ.36లక్షల నిధులు మంజూరు
- మూడేండ్లుగా పిల్లర్లకే పరిమితమైన భవనం
- పనులు పూర్తి కాకుండనే బిల్లులు వసూలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు




ప్రస్తుతం కొనసాగుతున్న ఉన్నత పాఠశాల భవనం

వికారాబాద్ రూరల్ : ప్రభుత్వం విద్య వ్యవస్థను అభివృద్ధి పరిచేందుకుగాను కేజీ టు పీజీకి అడుగులు వేస్తున్నది. అంతేకాకుండా రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల పిల్లల కోసం కస్తూర్బా, గురుకులాలు, జ్యోతిరావు పూలే గురుకులాలు, మైనార్టీ గురుకులాలను ప్రవేశపెట్టి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. అంతేకాకుండా ప్రతి పాఠశాలల్లో గత ప్రభుత్వాలు చేపట్టని తీరుతో సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం అందించి విద్యార్థులకు సకల సకల సౌకర్యాలను కల్పిస్తున్నది. విద్యార్థులకు ప్రతి ఏటా రెండుజతల దుస్తులు, పాఠ్య పుస్తకాలు అందిస్తున్నారు. కానీ ఇలాంటి సౌకర్యాలు కల్పిస్తున్న తరుణంలో మండల పరిధిలోని మధన్‌పల్లిలో 70 ఏండ్ల క్రితం ప్రభుత్వ పాఠశాలను నిర్మించారు. అందులోనే కొన్నాళ్లు ప్రాథమిక పాఠశాలను కొనసాగించారు. కొన్ని రోజుల తర్వాత పాఠశాలకు ప్రభుత్వం నిధులు కేటాయించి కొత్త భవనం నిర్మించారు. కానీ ఈ పాఠశాలలోనే విద్యార్థులు ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్నారు. ఈ పాఠశాల నిర్మించి సుమారు 70 ఏండ్లు గడుస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. వర్షం కురిస్తే చాలు వర్షపు నీరాంత పాఠశాల గదిలోకి వస్తుంది. అంతేకాకుండా కురిసిన నీరు విద్యార్థుల పాఠ్యపుస్తకాలు తడిసి ముద్దవుతున్నాయి. దీంతో వర్షం కురిస్తే చాలు విద్యార్థులు రాలేకపోతున్నారు. దీంతో ప్రభుత్వం ఏర్పడ్డ మొదటలో మధన్‌పల్లిలోని సబ్‌స్టేషన్ సమీపంలో ఎకరా 5:20 గుంటల ప్రభుత్వ భూమిని కేటాయించి పాఠశాల నిర్మాణానికి రూ.36లక్షల నిధులను మంజూరు చేసింది. దీంతో జిల్లా కేంద్రానికి చెందిన రవినాయక్ కాంట్రాక్టర్ టెండర్ ద్వారా ఈ పాఠశాల భవనం నిర్మాణ పనులు చేజిక్కించుకున్నారు. కానీ కాంట్రాక్టర్ మాత్రం పిల్లర్ల వరకు భవనం నిర్మించి వదిలేశారు. భవనం పనులు ఎందుకు నిర్మించడం లేదని పలుమార్లు సర్పంచ్ మణెమ్మ, గ్రామస్తులు ప్రశ్నించగా నిధులు సరిపోవడం లేదని, అందుకు భవనం పూర్తిగా నిర్మించలేకపోతున్నామని చేతులు ఎత్తేశారని గ్రామస్తులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. అటు భవనం పూర్తి కాదు, ఇటు శిథిలావస్థలో విద్యార్థులు బిక్కుబిక్కు మంటు ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను వింటున్నారు. కాని ఆ పాఠాలు వినడం ఒక ఎత్తు అయితే ఎప్పుడు కూలి తమపై పడుతుందోనని విద్యార్థులు భయపడుతున్నారు. ఇప్పటికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచ్ ఆధ్వర్యంలో కలెక్టర్ దివ్యకు విన్నవించుకున్నారని ఆయన ఎలాంటి స్పందన లేదని గ్రామస్తులు చెబుతున్నారు. విద్యార్థులకు పాఠశాలలో ఎలాంటి ప్రమాదం జరిగిన ప్రభుత్వమే బాధ్యతగా తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.



పిల్లర్ల వద్దే నిలిచిపోయిన నూతన భవనం



మంత్రి మహేందర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన శిలాఫలకం

ఈ పాఠశాలను నేను పుట్టకముందే నిర్మించారు...

నేను పుట్టకముందే మా గ్రామంలో పాఠశాలను నిర్మించారు. మేము, మా తండ్రులు కూడా ఇదే పాఠశాలలో విద్యనభ్యసించారు. కానీ అప్పటి నుంచి ఇప్పటి వరకు కనీసం భవనానికి మరమ్మత్తులు చేయలేదు. కొత్త భవనం నిర్మించాలని పలుమార్లు ఉన్నతాధికారులను, ప్రజా ప్రతినిధులను కోరడతంతో రూ.36 లక్షల నిధులు కేటాయించారు. ఈ నిధులతో కాంట్రాక్టర్ పిల్లర్ల వరకు నిర్మించి వదిలేశారు. ఇప్పటికీ మూడేండ్లు దాటిపోయింది. భవన నిర్మాణం పూర్తి కాలేదు. విద్యార్థులు మాత్రం శిథిలావస్థలోని భవనంలోనే విద్యను అభ్యసిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవనాన్ని పూర్తి చేసి విద్యార్థుల ప్రాణాలకు ఎలాంటి ఆపాయం కల్గకముందే అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.

– రాంరెడ్డి, టీఆర్‌ఎస్ మండల రైతు విభాగం అధ్యక్షుడు

కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం...

70 ఏండ్ల క్రితం నిర్మించిన భవనంలో విద్యార్థులు విద్యపై సరిగ్గా దృష్టి పెట్టలేకపోతున్నారు. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నాం. కొత్త భవన నిర్మాణం కోసం నిధులు మంజూరైన్నాయి. కానీ పిల్లర్ల వరకు నిర్మించి బిల్లులు తీసుకుని అర్థాంతరంగా భవనం నిర్మించకుండా వదేలేశారు. ఉన్నతాధికారులు స్పందించి భవనం నిర్మాణం పూర్తియ్యేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఉన్నత పాఠశాల విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

– రాములు, సర్పంచ్ తనయుడు

కొత్త భవనం త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి...

పాత పాఠశాల భవనంలో విద్యార్థులు విద్యను సరిగ్గా చదువలేకపోతున్నారు. పాఠశాల శిథిలావస్థకు చేరుకుని వర్షపు నీరు వస్తుంది. పాఠశాల గదులన్నీ రంధ్రాలు పడి ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు.

పిల్లలకు ఎలాంటి ప్రమాదాలు జరుగకముందే కొత్త భవనం నిర్మించి ఇవ్వాలి. లేదంటే తమ పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా మారం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కొత్త నిర్మించి ఇవ్వాలన్నారు.

– రషిదాబేగం, మహిళా సంఘం అధ్యక్షురాలు


యువకుడు ఆత్మహత్య



మృతి చెందిన అనీల్‌కుమార్

యాలాల : పురుగుల మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అక్కంపల్లిలో గురువారం చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన అనీల్‌కుమార్(17) కాలేజీకి సక్రమంగా వెళ్ళేవడు కాదు. దీంతో తండ్రి కుమారున్ని మందలించాడు. ఈ విషయంను మనస్సులో పెట్టుకుని ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. బయటి నుంచి ఇంటికి వచ్చిన తల్లి కొడుకును పరిశీలించింది. పురుగుల మందు తాగి అనీల్‌కుమార్ మృతి చెందిన విషయాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తల్లి అమృతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నట్లు ఎస్‌ఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

వ్యక్తి అదృశం



సికిందర్

మోమిన్‌పేట : బేకరీకి వెళ్లి కేక్ తెస్తానన్ని ఇంట్లో నుంచి బయటకు వెళ్లి ఓ వ్యక్తి నేటికి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. మోమిన్‌పేట గ్రామానికి చెందిన షేక్ సికిందర్ (34) డ్రైవర్. గత నెల 31న గ్రామంలో బేకరీకి వెళ్లి కేక్ తెస్తానన్ని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిన వ్యక్తి నేటికి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో సికిందర్ భార్య షాబాన బేగం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అయితే సికిందర్ ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన సమయంలో బ్లూ కలర్ జీన్స్ పైంట్, లైట్ గ్రీన్ కలర్ టీ షర్ట్ దరించినట్లు పోలీసులు తెలిపారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జంగారెడ్డి

వికారాబాద్ టౌన్ : స్వామినాథన్ కమీషన్ నిర్ణయం ప్రకారం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగారెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్‌లోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా రైతు సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు సరైన ధర లేక ఎంతో మంది ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో ప్రత్యేకంగా రైతుల సమస్యలపై మాట్లాడి ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టాలన్నారు. జిల్లాలో పలు మండలాల్లో పండ్ల తోటలు ఉన్నాయని, ఆ రైతులను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. వికారాబాద్‌లోని పండ్ల మార్కెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పత్తి ఉత్పత్తి తగ్గడానికి బీటీ 2, బీటీ 3 కారణమన్నారు. మాన్ షాంటో కంపెనీ బీటీ 3 పత్తి సీట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి లేకుండానే రూ. 15లక్షల ఎకరాల్లో పత్తి విత్తనాలు సరఫరా చేయడం వల్ల రైతులు నష్టపోయారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ఉన్నారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా భాస్కరయ్య, ఉపాధ్యక్షులుగా అంజయ్య, లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా నర్సింహులు, సహాయ కార్యదర్శులుగా మన్సూర్, బుచ్చిరెడ్డి, కమిటీ సభ్యులుగా నర్సింహులు, రవి, రాములు, గౌరవ అధ్యక్షుడిగా నర్సింహా రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



పరిగి ఎక్సైజ్ ఎస్సై శాకీర్‌అహ్మద్‌కు

బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డు

పరిగి, నమస్తే తెలంగాణ : పరిగి ఎక్సైజ్ ఎస్సై శాకీర్ అహ్మద్ బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డు అందుకున్నారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ నుంచి శాకీర్ అహ్మద్ అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు. నాటుసారా విక్రయాలు అరికట్టడంలో చక్కగా పని చేసినందుకు ఆయనకు ఈ అవార్డు లభించింది.



హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో..

టెక్నాలజీ ఫ్యూజన్

నేరాలు జరగకుండా అరికట్టడమే లక్ష్యం..

ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్‌కు ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్లు (సీసీసీ)

ప్రతి అంశంపై విశ్లేషణ.. క్షేత్రస్థాయికి సూచనలు

నగరంలోని సీసీ కెమెరాలు సీసీసీకి అనుసంధానం

ప్రతి నేరస్తుడి కదలికలపై నిఘా..

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: హైదరాబాద్ పోలీసులు టెక్నాలజీలో మరో మైలురాయికి చేరుకున్నారు. నేరం జరిగిన తరువాత దానిని దర్యాప్తు చేసి నిందితులను పట్టుకోవడం ఒక ఎత్తైతే.. అసలు నేరం జరగకుండా చేయడం మరో ఎత్తు. ఇప్పుడు హైదరాబాద్ పోలీసులు టెక్నాలజీని ఉపయోగించి నేరం జరగకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఇప్పుడు నేర నియంత్రణ, నేరాల ఛేదన, ట్రాఫిక్‌లో నిబంధనల ఉల్లంఘనలు, ప్రమాదాల నివారణ, క్షేత్ర స్థాయి పర్యవేక్షణ అంతా కమిషనరేట్ కార్యాలయం నుంచి టెక్నాలజీ పరంగా కొనసాగనుంది. ఇందులో భాగంగానే కమిషనరేట్ కార్యాలయంలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన రెండు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను డీజీపీ మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ పోలీసులు రెండు రోజుల క్రితం ప్రారంభించారు. ఇప్పటి వరకు వేర్వేరు విభాగాలుగా కొనసాగిన సాంకేతిక పరమైన అంశాలన్నీ ఒకే చోట నుంచి నిర్వహిస్తూ ఈ కేంద్రాలను టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లుగా నామకరణం చేశారు. ట్రాఫిక్‌కు ఒకటి, శాంతి భద్రతల విభాగానికి మరో టెక్నాలజీ ఫ్యూజన్‌ను ఏర్పాటు చేశారు. డాటా ఎనలటిక్స్ అనేది పోలీసులకు ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నది.. అది అన్ని విధాలుగా పోలీసులకు ఉపయోగపడనుంది. ప్రతి అంశంలో డాటాను సమకూర్చుకొని ఎప్పటికప్పుడు విశ్లేషణ చేస్తూ అందుకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకోనున్నారు. ఈ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లలో అత్యాధునిక సాఫ్ట్‌వేర్లతో డాటా ఎనలటిక్స్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీసులు బిగ్ డాటా ఎనలటిక్స్ కేంద్రాన్నే నిర్వహిస్తున్నారు. లక్షలాది వీడియోలు, ఫొటోలు ఇప్పటికే హైదరాబాద్ పోలీసుల వద్ద డాటా బేస్‌లో నిక్షిప్తమై ఉంది. హైదరాబాద్‌లో ఇప్పటికే నేను సైతం, కమ్యూనిటి పోలీసింగ్ విధానంలో రెండున్నర లక్షలకుపైగా సీసీ కెమెరాలు ఏర్పాటయ్యాయి. కమ్యూనిటీ సీసీ కెమెరాలను కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లకు అనుసంధానం చేశారు. పోలీస్‌స్టేషన్, జోన్, మెయిన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేశారు. నగరవ్యాప్తంగా ఉండే సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయిలోని సిబ్బందికి ఎప్పటికప్పుడు ఈ టెక్నాలజీ కేంద్రం నుంచి సీసీసీ సిబ్బంది సూచనలిస్తుంటారు.

అమలుచేయనున్న టెక్నాలజీ ఇదే..

బంజారాహిల్స్ రోడ్డు నెం.12లో 20 అంతస్తుల కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్(సీసీసీ)ను నిర్మిస్తున్నారు. దీనిని ఈ ఏడాది చివరినాటికి ప్రారంభించే లక్ష్యంతో పనులను శరవేగంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికే 12 అంతస్తుల నిర్మాణం కూడా పూర్తయ్యింది. అయితే సీసీసీలో ఏర్పాటు చేసే టెక్నాలజీపై ఇప్పటికే పోలీసులు అధ్యయనం చేశారు. అందుకు తగ్గట్టుగానే హైదరాబాద్‌లో టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. దీనికి మరింత అధునికతను జోడించి ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసిన టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లలో వాడుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ కమిషనరేట్‌లోని టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లలో ఉపయోగిస్తున్న టెక్నాలజీ మాదిరిగానే కొత్తగా అందుబాటులోకి రానున్న ప్రధాన సీసీసీలోను ఏర్పాటు చేయనున్నారు. దీనిని పైలట్ ప్రాజెక్ట్‌గా హైదరాబాద్‌లో అమలు చేస్తున్నారు. సీసీసీ భవన నిర్మాణం పూర్తయ్యే వరకూ సమాంతరంగా టెక్నాలజీని అభివృద్ధి చేసి టెక్నాలజీతో రాష్ట పోలీసు సేవలన్నీ ఒకే గొడుగు కిందకు తేనున్నారు.



ఫేసియల్ రికగ్నిషన్ వింగ్‌ను ప్రారంభిస్తున్న పోలీసు కమిషనర్ వీవీ శ్రీనివాసరావు (ఫైల్)

టెక్నాలజీ ఫ్యూజన్‌లో ఏముంటాయంటే..

క్రైమ్ అండ్ క్రిమినల్ డాటా

క్రైమ్ అండ్ క్రిమినల్ డాటాను ఒకే చోటకు తెచ్చారు. ఇందులో నేరాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన వివరాలను క్రైమ్ డాటాను విశ్లేషిస్తూ తగిన చర్యలు తీసుకుంటారు. దేశ వ్యాప్తంగా ఉన్న నేరస్తుల డాటాను, ఎప్పటికప్పుడు అరెస్టయ్యే వివిధ నేరాలకు సంబంధించిన నేరస్తుల వివరాలను డాటాబేస్‌లో నిక్షిప్తం చేశారు. ఒక నేరం జరిగిందంటే.. అది ఎవరు చేసి ఉంటారు.. అలాంటివి గతంలో ఎక్కడ జరిగాయి అనే అంశాలను విశ్లేషిస్తూ క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేసే అధికారికి పూర్తి సమాచారాన్ని అందిస్తారు.





డయల్ 100, హాక్ ఐ

డయల్ 100 నుంచి వచ్చే ఫిర్యాదులు, హాక్‌ఐ నుంచి వచ్చే ఫిర్యాదులు, మహిళల సురక్షితమైన ప్రయాణం కోసం ఎస్‌ఓఎస్ బటన్‌ను ఉయోగించుకునే వారు, ప్రజల సూచనలు, సలహాలు ఇవన్నీ ఒకే విభాగం సిబ్బంది పరిశీలిస్తూ వాటిని ఆయా పోలీస్ స్టేషన్లకు చేరవేసి, వాటి పురోగతిని పరిశీలిస్తుంటారు.



ఇన్వెస్టిగేషన్ అనాలసిస్

కేసుల దర్యాప్తుకు సంబంధించిన విశ్లేషణ, నేరస్తులకు ఏ కేసులో శిక్ష పడింది, ఏ కేసులో పడలేదు, అందుకు గల కారణాలు తదితర అంశాలను ఇక్కడ పరిశీలించి డాటాను ఒక చోటకు చేర్చి దర్యాప్తు అధికారులకు అందిస్తారు.

ట్రాఫిక్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్

నగరంలో ట్రాఫిక్ నిబంధనలను పాటించని వారిపై ఇప్పుడు పూర్తి స్థాయి సీసీ కెమెరాల నిఘా ఉంటుంది. నిబంధనలు పాటించని వారికి వెంటనే చలాన్ పడుతుంది. మరో పక్క ట్రాఫిక్ రద్దీ ఎక్కడుంది, రద్దీకి గల కారణాలను ఎప్పటికప్పు సీసీ కెమెరాల ద్వారా పరిశీలిస్తూ క్షేత్ర స్థాయి సిబ్బందికి ఇక్కడి నుంచి సూచనలు సలహాలు ఇస్తారు, దాంతో పాటు ట్రాఫిక్ అలర్ట్స్‌ను సోషల్‌మీడియా ద్వారా వాహనదారులకు చేరవేస్తారు, నగరంలోని అన్ని కూడళ్లలోని సీసీ కెమెరాలు, ప్రధాన రహదారులలోని కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఈ కేంద్రానికి అనుసంధానమై ఉంటాయి. ముమ్ముందు రాబోతున్న ఐటీఎంఎస్(ఇంటలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్), నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ కెమెరాలు ఈ కేంద్రానికి అనుసంధానమై ఉంటాయి. ప్రతి అంశం ఇక్కడ నిక్షిప్తమై ఉంటుంది. కేసుల దర్యాప్తునకు ఇక్కడి నుంచి ఏదైనా సమాచారం కావాలంటే క్షణాలలో అందుతుంది.



సోషల్ మీడియా మానిటరింగ్ యూనిట్

ఇప్పుడు సోషల్‌మీడియా కీలక భూమిక పోషిస్తున్నది. దానిపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుంది. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, పుకార్లు, అపోహలు ఇలా శాంతిభద్రతలకు విఘాతం కల్గించే అంశాలు దావానంలా సోషల్‌మీడియా ద్వారా వ్యాపిస్తుంటాయి. ఇలాంటి వాటిపై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుంది. దాంతో పాటు సోషల్‌మీడియా ద్వారా పోలీసులకు వచ్చే ఫిర్యాదులు, సలహాలు, సూచనలు ఈ విభాగం పరిశీలిస్తుంది.





రోడ్డు ప్రమాదాలు

రోడ్డు ప్రమాదాలు ఎక్కడ జరుగుతున్నాయి, వాటి నివారణకు చర్యలు, ఎందుకు జరుగుతున్నాయి, ప్రమాదాల నివారణకు చర్యలు ప్రతి అంశానికి సంబంధించిన విశ్లేషణ ఇక్కడ జరుగుతుంది.

ఫేషియల్ రికగ్నైజేషన్ యూనిట్

పోలీసుల వద్ద దేశ వ్యాప్తంగా నేరస్తుల డాటా ఉంది. వారి ఫొటోలు డాటాబేస్‌లో నిక్షిప్తమయ్యాయి. ఫేషియల్ రికగ్నైజేషన్ కెమెరాలు ప్రతి ఒక్కరి ముఖాలను గుర్తిస్తాయి, పోలీసుల డాటాబేస్‌లో ఉన్న ఫొటోలతో పోల్చుకొని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు సమాచారం ఇస్తాయి. నగరంలోకి వచ్చిపోయే ప్రధాన మార్గాలు, రద్దీ ప్రాంతాలలో ఎక్కువగా ఈ కెమెరాలను ఉపయోగిస్తారు. కెమెరాలలో డాటాబేస్‌లో ఉన్న నిందితుల ఫొటోలతో సరిపోలడం, దాదాపు అలాంటి ముఖ కవళికలు ఉన్నట్లు సాఫ్ట్‌వేర్ గుర్తిస్తే స్థానిక పోలీసులు అప్రమత్తమై నిందితులను పట్టుకుంటారు.



పెట్రోల్ వాహనాల ట్రాకింగ్ డాటా

క్షేత్రస్థాయిలో ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని సెక్టార్ల వారీగా తిరిగే పెట్రోలింగ్ వాహనాలకు సంబంధించిన సమగ్ర సమాచారం, అవి ఏ సమయంలో ఎక్కడున్నాయి, ఎక్కడక్కెడ తిరగడంతో నేరాలు నివారణ అవుతున్నాయి.. ఎక్కడ తిరగకపోవడంతో నేరాలు జరుగుతున్నాయనే విషయాలను ఎప్పటికప్పుడు గమనించే సూక్ష్మ పరిశీలన ఇక్కడ ఉంటుంది.





రియల్‌కు రెక్కలు

- ఎకరం రూ.కోటిపైనే
- ఊపందుకున్న రియల్ భూం
- వికారాబాద్, పరిగి పట్టణాల సమీపంలో ఆకాశాన్నంటిన ధరలు
- తాండూరులో ఓఆర్‌ఆర్ సమీపంలో ఫుల్ డిమాండ్
- ఓఆర్‌ఆర్ దగ్గర్లో రూ.30 లక్షలు పలుకుతున్న రేటు
- గ్రామీణ ప్రాంతాల్లో ఎకరం రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెరిగిన వైనం
- వెంచర్లుగా మారుతున్న వ్యవసాయ భూములు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ : జిల్లాలో భూముల ధరలు భారీగా పెరిగాయి. జిల్లా అంతటా రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకున్నది. ప్రధానంగా నోట్ల రద్దు అనంతరం పూర్తిగా డీలా పడిన భూముల ధరలు ప్రస్తుతం జిల్లా కేంద్రంతోపాటు అంతటా రెక్కలు వచ్చినట్లుగా భూముల ధరలు ఆకాశాన్నంటాయి. జిల్లా కేంద్రం పరిసరాల్లో గతంలో రూ.10 లక్షలలోపు ఉన్న ఎకరం ధర ప్రస్తుతం రూ.కోటికిపైగా పెరిగింది. నూతన కలెక్టరేట్ కార్యాలయం నిమిత్తం ఎంపిక చేసిన స్థలం పరిసరాల్లో ఒక్కసారిగా భూముల ధరలకు రెక్కలొచ్చాయి. జిల్లా కేంద్రంతోపాటు పరిసర గ్రామాల్లోనూ భూముల ధరలు భారీగా పెరిగాయి. తాండూరుకు ఔటర్ రింగ్‌రోడ్డు మంజూరు కావడంతో ఔటర్ రింగ్‌రోడ్డు పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు అమాంతం పెరిగాయి. అంతేకాకుండా జిల్లాలోని గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ భూముల ధరలు సైతం అమాంతం పెరిగిపోయాయి. జిల్లా కేంద్రానికి సమీపంలోని ప్రాంతాలతోపాటు పరిగి, తాండూరు పట్టణాల సమీపంలో వ్యవసాయ భూములు మొత్తం వెంచర్లుగా దర్శనమిస్తున్నాయి. అంతేకాకుండా మున్సిపాలిటీ పరిధిని పెంచేందుకు కూడా ప్రభుత్వం నిర్ణయించడంతో తాండూరు, వికారాబాద్ మున్సిపాలిటీలకు సంబంధించి ఐదు కిలోమీటర్ల మేర పెరుగనుండడంతో సంబంధిత గ్రామాల్లోనూ భూముల ధరలు హాట్‌హాట్‌గా మారాయి. అదేవిధంగా భూముల క్రయవిక్రయాలు అంతగా జరుగకున్నప్పటికీ భూముల ధరలు మాత్రం జోరందుకుంది. భూముల రిజిస్ట్రేషన్లు కూడా నోట్ల రద్దు అనంతరం మూడు మాసాలపాటు తగ్గుముఖం పట్టినప్పటికీ ప్రస్తుతం రిజిస్ట్రేషన్లు ప్రక్రియ పర్వాలేదని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. ఏదేమైనప్పటికీ జిల్లాలో రియల్ భూం పెరుగడంతో భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడుతున్నారు.

ఎకరం రూ.కోటిపైనే...

జిల్లాలో భూముల ధరలు అమాంతం పెరిగాయి. జిల్లా కేంద్రంలోనే కాకుండా మిగతా ప్రాంతాల్లోనూ ధరలు పెరిగాయి. వికారాబాద్ జిల్లా కేంద్రంలో భూముల ధరలు ఒకేసారి రూ.కోటికిపైగా పెరుగడం గమనార్హం. జిల్లా ఏర్పాటుకు ముందు రూ.10 నుంచి రూ.15 లక్షలుండగా, జిల్లా ఏర్పాటైన అనంతరం జిల్లా కేంద్రానికి సమీపంలోని భూముల ధరలు రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు భూముల ధరలు పెరిగింది. తదనంతరం నోట్లరద్దుతో కొద్దిగా తగ్గినప్పటికీ తాజాగా ఎకరం భూమి రూ.కోటికిపైగా చెబుతున్నారు. ప్రధానంగా నూతన కలెక్టరేట్ ఎంపిక చేసిన స్థలానికి దగ్గర్లోని భూములకు భారీగా ధర పెరిగింది. ముఖ్యంగా జిల్లా కేంద్రానికి సమీపంలోని ఎన్నెపల్లి, శివారెడ్డిపేట్ ప్రాంతాల్లో భూముల ధరలు ఒక్కసారిగా పెరుగడం గమనార్హం. అదేవిధంగా ప్లాట్ల ధరలు కూడా పెద్ద మొత్తంలో పెరిగాయి. జిల్లా కేంద్రం లోపల గజం రూ.40 వేలు, జిల్లా కేంద్రానికి సమీపంలోని ఎన్నెపల్లి, శివారెడ్డిపేట్‌లలో గతంలో గజం రూ.10 వేలు ఉండగా, ప్రస్తుతం రూ.20 నుంచి రూ.25 వేలకు పెరిగింది. తాండూరులో ఔటర్ రింగ్‌రోడ్డు మంజూరు అయిన నేపథ్యంలో సంబంధిత ప్రాంతాల్లో గతంలో రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షలుగా ఉన్న భూముల ధరలు ప్రస్తుతం రూ.30 లక్షలకు పెంచేశారు. తాండూరు నుంచి హైదరాబాద్ వచ్చేదారిలో ప్రస్తుతం ఎకరం భూమి ధర రూ.30 లక్షలుండడంతోపాటు యాలాల్ మండలంవైపు కాగ్నా వరకు కూడా ఎకరం భూమి ధర రూ.30 లక్షలు పలుకుతున్నది. తాండూరు నియోజకవర్గంలోనూ గతంలో రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షలుగా ఉన్న ఎకరం ధర, ప్రస్తుతం రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచేశారు. పరిగి పట్టణానికి సమీపంలో కూడా ఎకరం భూమి ధర రూ.కోటికి పెరిగింది. భూ క్రయవిక్రయాలు జరుగనప్పటికీ భూముల ధరలను మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెంచేశారు. పరిగి నియోజకవర్గంలోని పూడూర్ మండలంలోనూ నిన్న, మొన్నటి వరకు ఎకరం భూమి విలువ రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు ఉండగా, ప్రస్తుతం రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెరిగింది. కొడంగల్ నియోజకవర్గంలోనూ భూముల ధరలు భారీగా పెరిగాయి. కొడంగల్ సమీపంలోని భూముల ధరలు ఎకరానికి గతంలో రూ.5 లక్షలుండగా, ప్రస్తుతం రూ.15 లక్షలకు పెంచేశారు. బొంరాసుపేట్‌తోపాటు ఇతర గ్రామీణ ప్రాంతాల్లోనూ భూముల ధరలు ఎకరాకు రూ.10 లక్షల వరకు పెరుగడం గమనార్హం.

వెంచర్లుగా వ్యవసాయ భూములు...

జిల్లా కేంద్రానికి సమీపంలోని పరిసర గ్రామాల్లోని వ్యవసాయ భూములు వెంచర్లుగా దర్శనిస్తున్నాయి. వికారాబాద్ నుంచి నస్కల్ వెళ్లేదారిలో బూర్గుపల్లి వరకు ఇప్పటికే కొన్ని వెంచర్లు ఏర్పాటుకాగా కొత్తగా మరికొన్ని వెంచర్లు వెలుస్తున్నాయి. అదేవిధంగా ధన్నారం గ్రామంవైపు కూడా కొత్తగా వెంచర్లు ఏర్పాటు చేసేందుకు రియల్ వ్యాపారులు ఇప్పటికే రైతుల నుంచి వ్యవసాయ భూములను కొనుగోలు చేశారు. జిల్లా కేంద్రంలో తాండూరు వెళ్లేదారిలో, ఆలంపల్లి సమీపంలో కొత్తగా వెంచర్లను ఏర్పాటు చేసేందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు సమాచారం. అదేవిధంగా ఎన్నెపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన వెంచర్‌లో ప్లాట్లు ఆరుమాసాల్లో హాట్‌కేక్‌లా అమ్ముడుపోవడం గమనార్హం. పరిగి నుంచి హైదరాబాద్ వెళ్లేదారిలోనూ కొత్త వెంచర్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా అంతటా గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ భూములకు సంబంధించి గతంలో ఎకరానికి రూ.5 లక్షలలోపు పలికిన భూముల ధరలు ప్రస్తుతం జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో రూ.15 లక్షల వరకు పెరిగింది. చాలావరకు వ్యవసాయ భూములు వెంచర్లుగా మారడంతో జిల్లాలో సాగు తగ్గే పరిస్థితి నెలకొంది. గతంలో రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇప్పుడు భూముల ధరలను అమాంతం పెంచేశారు. అన్ని జిల్లాల్లోనూ రింగ్‌రోడ్డు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించి మంజూరు చేయడంతో ఒక్కసారిగా భూముల ధరలు ఆకాశాన్నంటాయి. అంతేకాకుండా ఐదుకిలోమీటర్ల పరిధిలోని గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేయడంతో సంబంధిత పరిధిలోని గ్రామాల్లోనూ భూముల ధరలకు రెక్కలొచ్చాయి. మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే గ్రామాలతోపాటు తాండూరు ఔటర్ రింగ్‌రోడ్డు పరిధిలోని గ్రామాల భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు దృష్టి సారించారు. రింగ్‌రోడ్డు ఏయే గ్రామాల మీదుగా ఏర్పాటు చేస్తారనే దానిపై నిశితంగా పరిశీలిస్తున్న రియల్ వ్యాపారులు పరిసర గ్రామాల్లోని వ్యవసాయ భూములను ఇప్పటికే కొనుగోలు చేశారు.



వికారాబాద్ పరిధిలోని ఓ వెంచర్



హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో..

టెక్నాలజీ ఫ్యూజన్

- నేరాలు జరగకుండా అరికట్టడమే లక్ష్యం..
- ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్‌కు ప్రత్యేక కమాండ్ కంట్రోల్‌సెంటర్లు (సీసీసీ)
- ప్రతి అంశంపై విశ్లేషణ.. క్షేత్రస్థాయికి సూచనలు
- నగరంలోని సీసీ కెమెరాలు సీసీసీకి అనుసంధానం
- ప్రతి నేరస్తుడి కదలికలపై నిఘా..

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: హైదరాబాద్ పోలీసులు టెక్నాలజీలో మరో మైలురాయికి చేరుకున్నారు. నేరం జరిగిన తరువాత దానిని దర్యాప్తు చేసి నిందితులను పట్టుకోవడం ఒక ఎత్తైతే.. అసలు నేరం జరగకుండా చేయడం మరో ఎత్తు. ఇప్పుడు హైదరాబాద్ పోలీసులు టెక్నాలజీని ఉపయోగించి నేరం జరగకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఇప్పుడు నేర నియంత్రణ, నేరాల ఛేదన, ట్రాఫిక్‌లో నిబంధనల ఉల్లంఘనలు, ప్రమాదాల నివారణ, క్షేత్ర స్థాయి పర్యవేక్షణ అంతా కమిషనరేట్ కార్యాలయం నుంచి టెక్నాలజీ పరంగా కొనసాగనుంది. ఇందులో భాగంగానే కమిషనరేట్ కార్యాలయంలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన రెండు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను డీజీపీ మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ పోలీసులు రెండు రోజుల క్రితం ప్రారంభించారు. ఇప్పటి వరకు వేర్వేరు విభాగాలుగా కొనసాగిన సాంకేతిక పరమైన అంశాలన్నీ ఒకే చోట నుంచి నిర్వహిస్తూ ఈ కేంద్రాలను టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లుగా నామకరణం చేశారు. ట్రాఫిక్‌కు ఒకటి, శాంతి భద్రతల విభాగానికి మరో టెక్నాలజీ ఫ్యూజన్‌ను ఏర్పాటు చేశారు. డాటా ఎనలటిక్స్ అనేది పోలీసులకు ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నది.. అది అన్ని విధాలుగా పోలీసులకు ఉపయోగపడనుంది. ప్రతి అంశంలో డాటాను సమకూర్చుకొని ఎప్పటికప్పుడు విశ్లేషణ చేస్తూ అందుకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకోనున్నారు. ఈ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లలో అత్యాధునిక సాఫ్ట్‌వేర్లతో డాటా ఎనలటిక్స్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీసులు బిగ్ డాటా ఎనలటిక్స్ కేంద్రాన్నే నిర్వహిస్తున్నారు. లక్షలాది వీడియోలు, ఫొటోలు ఇప్పటికే హైదరాబాద్ పోలీసుల వద్ద డాటా బేస్‌లో నిక్షిప్తమై ఉంది. హైదరాబాద్‌లో ఇప్పటికే నేను సైతం, కమ్యూనిటి పోలీసింగ్ విధానంలో రెండున్నర లక్షలకుపైగా సీసీ కెమెరాలు ఏర్పాటయ్యాయి. కమ్యూనిటీ సీసీ కెమెరాలను కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లకు అనుసంధానం చేశారు. పోలీస్‌స్టేషన్, జోన్, మెయిన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేశారు. నగరవ్యాప్తంగా ఉండే సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయిలోని సిబ్బందికి ఎప్పటికప్పుడు ఈ టెక్నాలజీ కేంద్రం నుంచి సీసీసీ సిబ్బంది సూచనలిస్తుంటారు.

అమలుచేయనున్న టెక్నాలజీ ఇదే..

బంజారాహిల్స్ రోడ్డు నెం.12లో 20 అంతస్తుల కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్(సీసీసీ)ను నిర్మిస్తున్నారు. దీనిని ఈ ఏడాది చివరినాటికి ప్రారంభించే లక్ష్యంతో పనులను శరవేగంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికే 12 అంతస్తుల నిర్మాణం కూడా పూర్తయ్యింది. అయితే సీసీసీలో ఏర్పాటు చేసే టెక్నాలజీపై ఇప్పటికే పోలీసులు అధ్యయనం చేశారు. అందుకు తగ్గట్టుగానే హైదరాబాద్‌లో టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. దీనికి మరింత అధునికతను జోడించి ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసిన టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లలో వాడుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ కమిషనరేట్‌లోని టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్లలో ఉపయోగిస్తున్న టెక్నాలజీ మాదిరిగానే కొత్తగా అందుబాటులోకి రానున్న ప్రధాన సీసీసీలోను ఏర్పాటు చేయనున్నారు. దీనిని పైలట్ ప్రాజెక్ట్‌గా హైదరాబాద్‌లో అమలు చేస్తున్నారు. సీసీసీ భవన నిర్మాణం పూర్తయ్యే వరకూ సమాంతరంగా టెక్నాలజీని అభివృద్ధి చేసి టెక్నాలజీతో రాష్ట్ర పోలీసు సేవలన్నీ ఒకే గొడుగు కిందకు తేనున్నారు.




ఫేసియల్ రికగ్నిషన్ వింగ్‌ను ప్రారంభిస్తున్న పోలీసు కమిషనర్ వీవీ శ్రీనివాసరావు (ఫైల్)

టెక్నాలజీ ఫ్యూజన్‌లో ఏముంటాయంటే..

క్రైమ్ అండ్ క్రిమినల్ డాటా

క్రైమ్ అండ్ క్రిమినల్ డాటాను ఒకే చోటకు తెచ్చారు. ఇందులో నేరాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన వివరాలను క్రైమ్ డాటాను విశ్లేషిస్తూ తగిన చర్యలు తీసుకుంటారు. దేశ వ్యాప్తంగా ఉన్న నేరస్తుల డాటాను, ఎప్పటికప్పుడు అరెస్టయ్యే వివిధ నేరాలకు సంబంధించిన నేరస్తుల వివరాలను డాటాబేస్‌లో నిక్షిప్తం చేశారు. ఒక నేరం జరిగిందంటే.. అది ఎవరు చేసి ఉంటారు.. అలాంటివి గతంలో ఎక్కడ జరిగాయి అనే అంశాలను విశ్లేషిస్తూ క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేసే అధికారికి పూర్తి సమాచారాన్ని అందిస్తారు.





డయల్ 100, హాక్ ఐ

డయల్ 100 నుంచి వచ్చే ఫిర్యాదులు, హాక్‌ఐ నుంచి వచ్చే ఫిర్యాదులు, మహిళల సురక్షితమైన ప్రయాణం కోసం ఎస్‌ఓఎస్ బటన్‌ను ఉయోగించుకునే వారు, ప్రజల సూచనలు, సలహాలు ఇవన్నీ ఒకే విభాగం సిబ్బంది పరిశీలిస్తూ వాటిని ఆయా పోలీస్ స్టేషన్లకు చేరవేసి, వాటి పురోగతిని పరిశీలిస్తుంటారు.



ఇన్వెస్టిగేషన్ అనాలసిస్

కేసుల దర్యాప్తుకు సంబంధించిన విశ్లేషణ, నేరస్తులకు ఏ కేసులో శిక్ష పడింది, ఏ కేసులో పడలేదు, అందుకు గల కారణాలు తదితర అంశాలను ఇక్కడ పరిశీలించి డాటాను ఒక చోటకు చేర్చి దర్యాప్తు అధికారులకు అందిస్తారు.



ట్రాఫిక్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్

నగరంలో ట్రాఫిక్ నిబంధనలను పాటించని వారిపై ఇప్పుడు పూర్తి స్థాయి సీసీ కెమెరాల నిఘా ఉంటుంది. నిబంధనలు పాటించని వారికి వెంటనే చలాన్ పడుతుంది. మరో పక్క ట్రాఫిక్ రద్దీ ఎక్కడుంది, రద్దీకి గల కారణాలను ఎప్పటికప్పు సీసీ కెమెరాల ద్వారా పరిశీలిస్తూ క్షేత్ర స్థాయి సిబ్బందికి ఇక్కడి నుంచి సూచనలు సలహాలు ఇస్తారు, దాంతో పాటు ట్రాఫిక్ అలర్ట్స్‌ను సోషల్‌మీడియా ద్వారా వాహనదారులకు చేరవేస్తారు, నగరంలోని అన్ని కూడళ్లలోని సీసీ కెమెరాలు, ప్రధాన రహదారులలోని కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఈ కేంద్రానికి అనుసంధానమై ఉంటాయి. మున్ముందు రాబోతున్న ఐటీఎంఎస్(ఇంటలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్), నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ కెమెరాలు ఈ కేంద్రానికి అనుసంధానమై ఉంటాయి. ప్రతి అంశం ఇక్కడ నిక్షిప్తమై ఉంటుంది. కేసుల దర్యాప్తునకు ఇక్కడి నుంచి ఏదైనా సమాచారం కావాలంటే క్షణాలలో అందుతుంది.

సోషల్ మీడియా మానిటరింగ్ యూనిట్

ఇప్పుడు సోషల్‌మీడియా కీలక భూమిక పోషిస్తున్నది. దానిపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుంది. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, పుకార్లు, అపోహలు ఇలా శాంతిభద్రతలకు విఘాతం కల్గించే అంశాలు దావానంలా సోషల్‌మీడియా ద్వారా వ్యాపిస్తుంటాయి. ఇలాంటి వాటిపై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుంది. దాంతో పాటు సోషల్‌మీడియా ద్వారా పోలీసులకు వచ్చే ఫిర్యాదులు, సలహాలు, సూచనలు ఈ విభాగం పరిశీలిస్తుంది.





రోడ్డు ప్రమాదాలు

రోడ్డు ప్రమాదాలు ఎక్కడ జరుగుతున్నాయి, వాటి నివారణకు చర్యలు, ఎందుకు జరుగుతున్నాయి, ప్రమాదాల నివారణకు చర్యలు ప్రతి అంశానికి సంబంధించిన విశ్లేషణ ఇక్కడ జరుగుతుంది.

ఫేషియల్ రికగ్నైజేషన్ యూనిట్

పోలీసుల వద్ద దేశ వ్యాప్తంగా నేరస్తుల డాటా ఉంది. వారి ఫొటోలు డాటాబేస్‌లో నిక్షిప్తమయ్యాయి. ఫేషియల్ రికగ్నైజేషన్ కెమెరాలు ప్రతి ఒక్కరి ముఖాలను గుర్తిస్తాయి, పోలీసుల డాటాబేస్‌లో ఉన్న ఫొటోలతో పోల్చుకొని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు సమాచారం ఇస్తాయి. నగరంలోకి వచ్చిపోయే ప్రధాన మార్గాలు, రద్దీ ప్రాంతాలలో ఎక్కువగా ఈ కెమెరాలను ఉపయోగిస్తారు. కెమెరాలలో డాటాబేస్‌లో ఉన్న నిందితుల ఫొటోలతో సరిపోలడం, దాదాపు అలాంటి ముఖ కవళికలు ఉన్నట్లు సాఫ్ట్‌వేర్ గుర్తిస్తే స్థానిక పోలీసులు అప్రమత్తమై నిందితులను పట్టుకుంటారు.



పెట్రోల్ వాహనాల ట్రాకింగ్ డాటా

క్షేత్రస్థాయిలో ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని సెక్టార్ల వారీగా తిరిగే పెట్రోలింగ్ వాహనాలకు సంబంధించిన సమగ్ర సమాచారం, అవి ఏ సమయంలో ఎక్కడున్నాయి, ఎక్కడక్కెడ తిరగడంతో నేరాలు నివారణ అవుతున్నాయి.. ఎక్కడ తిరగకపోవడంతో నేరాలు జరుగుతున్నాయనే విషయాలను ఎప్పటికప్పుడు గమనించే సూక్ష్మ పరిశీలన ఇక్కడ ఉంటుంది.





రియల్‌కు రెక్కలు

- -ఎకరం రూ.కోటిపైనే
- -ఊపందుకున్న రియల్ భూం
- -వికారాబాద్, పరిగి పట్టణాల సమీపంలో ఆకాశాన్నంటిన ధరలు
- -తాండూరులో ఓఆర్ఆర్ సమీపంలో ఫుల్ డిమాండ్
- -ఓఆర్ఆర్ దగ్గర్లో రూ.30 లక్షలు పలుకుతున్న రేటు
- -గ్రామీణ ప్రాంతాల్లో ఎకరం రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెరిగిన వైనం
- -వెంచర్లుగా మారుతున్న వ్యవసాయ భూములు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ : జిల్లాలో భూముల ధరలు భారీగా పెరిగాయి. జిల్లా అంతటా రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకున్నది. ప్రధానంగా నోట్ల రద్దు అనంతరం పూర్తిగా డీలా పడిన భూముల ధరలు ప్రస్తుతం జిల్లా కేంద్రంతోపాటు అంతటా రెక్కలు వచ్చినట్లుగా భూముల ధరలు ఆకాశాన్నంటాయి. జిల్లా కేంద్రం పరిసరాల్లో గతంలో రూ.10 లక్షలలోపు ఉన్న ఎకరం ధర ప్రస్తుతం రూ.కోటికిపైగా పెరిగింది. నూతన కలెక్టరేట్ కార్యాలయం నిమిత్తం ఎంపిక చేసిన స్థలం పరిసరాల్లో ఒక్కసారిగా భూముల ధరలకు రెక్కలొచ్చాయి. జిల్లా కేంద్రంతోపాటు పరిసర గ్రామాల్లోనూ భూముల ధరలు భారీగా పెరిగాయి. తాండూరుకు ఔటర్ రింగ్‌రోడ్డు మంజూరు కావడంతో ఔటర్ రింగ్‌రోడ్డు పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు అమాంతం పెరిగాయి. అంతేకాకుండా జిల్లాలోని గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ భూముల ధరలు సైతం అమాంతం పెరిగిపోయాయి. జిల్లా కేంద్రానికి సమీపంలోని ప్రాంతాలతోపాటు పరిగి, తాండూరు పట్టణాల సమీపంలో వ్యవసాయ భూములు మొత్తం వెంచర్లుగా దర్శనమిస్తున్నాయి. అంతేకాకుండా మున్సిపాలిటీ పరిధిని పెంచేందుకు కూడా ప్రభుత్వం నిర్ణయించడంతో తాండూరు, వికారాబాద్ మున్సిపాలిటీలకు సంబంధించి ఐదు కిలోమీటర్ల మేర పెరుగనుండడంతో సంబంధిత గ్రామాల్లోనూ భూముల ధరలు హాట్‌హాట్‌గా మారాయి. అదేవిధంగా భూముల క్రయవిక్రయాలు అంతగా జరుగకున్నప్పటికీ భూముల ధరలు మాత్రం జోరందుకుంది. భూముల రిజిస్ట్రేషన్లు కూడా నోట్ల రద్దు అనంతరం మూడు మాసాలపాటు తగ్గుముఖం పట్టినప్పటికీ ప్రస్తుతం రిజిస్ట్రేషన్లు ప్రక్రియ పర్వాలేదని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. ఏదేమైనప్పటికీ జిల్లాలో రియల్ భూం పెరుగడంతో భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడుతున్నారు.

ఎకరం రూ.కోటిపైనే...

జిల్లాలో భూముల ధరలు అమాంతం పెరిగాయి. జిల్లా కేంద్రంలోనే కాకుండా మిగతా ప్రాంతాల్లోనూ ధరలు పెరిగాయి. వికారాబాద్ జిల్లా కేంద్రంలో భూముల ధరలు ఒకేసారి రూ.కోటికిపైగా పెరుగడం గమనార్హం. జిల్లా ఏర్పాటుకు ముందు రూ.10 నుంచి రూ.15 లక్షలుండగా, జిల్లా ఏర్పాటైన అనంతరం జిల్లా కేంద్రానికి సమీపంలోని భూముల ధరలు రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు భూముల ధరలు పెరిగింది. తదనంతరం నోట్లరద్దుతో కొద్దిగా తగ్గినప్పటికీ తాజాగా ఎకరం భూమి రూ.కోటికిపైగా చెబుతున్నారు. ప్రధానంగా నూతన కలెక్టరేట్ ఎంపిక చేసిన స్థలానికి దగ్గర్లోని భూములకు భారీగా ధర పెరిగింది. ముఖ్యంగా జిల్లా కేంద్రానికి సమీపంలోని ఎన్నెపల్లి, శివారెడ్డిపేట్ ప్రాంతాల్లో భూముల ధరలు ఒక్కసారిగా పెరుగడం గమనార్హం. అదేవిధంగా ప్లాట్ల ధరలు కూడా పెద్ద మొత్తంలో పెరిగాయి. జిల్లా కేంద్రం లోపల గజం రూ.40 వేలు, జిల్లా కేంద్రానికి సమీపంలోని ఎన్నెపల్లి, శివారెడ్డిపేట్‌లలో గతంలో గజం రూ.10 వేలు ఉండగా, ప్రస్తుతం రూ.20 నుంచి రూ.25 వేలకు పెరిగింది. తాండూరులో ఔటర్ రింగ్‌రోడ్డు మంజూరు అయిన నేపథ్యంలో సంబంధిత ప్రాంతాల్లో గతంలో రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షలుగా ఉన్న భూముల ధరలు ప్రస్తుతం రూ.30 లక్షలకు పెంచేశారు. తాండూరు నుంచి హైదరాబాద్ వచ్చేదారిలో ప్రస్తుతం ఎకరం భూమి ధర రూ.30 లక్షలుండడంతోపాటు యాలాల్ మండలంవైపు కాగ్నా వరకు కూడా ఎకరం భూమి ధర రూ.30 లక్షలు పలుకుతున్నది. తాండూరు నియోజకవర్గంలోనూ గతంలో రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షలుగా ఉన్న ఎకరం ధర, ప్రస్తుతం రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచేశారు. పరిగి పట్టణానికి సమీపంలో కూడా ఎకరం భూమి ధర రూ.కోటికి పెరిగింది. భూ క్రయవిక్రయాలు జరుగనప్పటికీ భూముల ధరలను మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెంచేశారు. పరిగి నియోజకవర్గంలోని పూడూర్ మండలంలోనూ నిన్న, మొన్నటి వరకు ఎకరం భూమి విలువ రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు ఉండగా, ప్రస్తుతం రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెరిగింది. కొడంగల్ నియోజకవర్గంలోనూ భూముల ధరలు భారీగా పెరిగాయి. కొడంగల్ సమీపంలోని భూముల ధరలు ఎకరానికి గతంలో రూ.5 లక్షలుండగా, ప్రస్తుతం రూ.15 లక్షలకు పెంచేశారు. బొంరాసుపేట్‌తోపాటు ఇతర గ్రామీణ ప్రాంతాల్లోనూ భూముల ధరలు ఎకరాకు రూ.10 లక్షల వరకు పెరుగడం గమనార్హం.

వెంచర్లుగా వ్యవసాయ భూములు...

జిల్లా కేంద్రానికి సమీపంలోని పరిసర గ్రామాల్లోని వ్యవసాయ భూములు వెంచర్లుగా దర్శనిస్తున్నాయి. వికారాబాద్ నుంచి నస్కల్ వెళ్లేదారిలో బూర్గుపల్లి వరకు ఇప్పటికే కొన్ని వెంచర్లు ఏర్పాటుకాగా కొత్తగా మరికొన్ని వెంచర్లు వెలుస్తున్నాయి. అదేవిధంగా ధన్నారం గ్రామంవైపు కూడా కొత్తగా వెంచర్లు ఏర్పాటు చేసేందుకు రియల్ వ్యాపారులు ఇప్పటికే రైతుల నుంచి వ్యవసాయ భూములను కొనుగోలు చేశారు. జిల్లా కేంద్రంలో తాండూరు వెళ్లేదారిలో, ఆలంపల్లి సమీపంలో కొత్తగా వెంచర్లను ఏర్పాటు చేసేందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు సమాచారం. అదేవిధంగా ఎన్నెపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన వెంచర్‌లో ప్లాట్లు ఆరుమాసాల్లో హాట్‌కేక్‌లా అమ్ముడుపోవడం గమనార్హం. పరిగి నుంచి హైదరాబాద్ వెళ్లేదారిలోనూ కొత్త వెంచర్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా అంతటా గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ భూములకు సంబంధించి గతంలో ఎకరానికి రూ.5 లక్షలలోపు పలికిన భూముల ధరలు ప్రస్తుతం జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో రూ.15 లక్షల వరకు పెరిగింది. చాలావరకు వ్యవసాయ భూములు వెంచర్లుగా మారడంతో జిల్లాలో సాగు తగ్గే పరిస్థితి నెలకొంది. గతంలో రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇప్పుడు భూముల ధరలను అమాంతం పెంచేశారు. అన్ని జిల్లాల్లోనూ రింగ్‌రోడ్డు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించి మంజూరు చేయడంతో ఒక్కసారిగా భూముల ధరలు ఆకాశాన్నంటాయి. అంతేకాకుండా ఐదుకిలోమీటర్ల పరిధిలోని గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేయడంతో సంబంధిత పరిధిలోని గ్రామాల్లోనూ భూముల ధరలకు రెక్కలొచ్చాయి. మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే గ్రామాలతో పాటు తాండూరు ఔటర్ రింగ్‌రోడ్డు పరిధిలోని గ్రామాల భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు దృష్టి సారించారు. రింగ్‌రోడ్డు ఏయే గ్రామాల మీదుగా ఏర్పాటు చేస్తారనే దానిపై నిశితంగా పరిశీలిస్తున్న రియల్ వ్యాపారులు పరిసర గ్రామాల్లోని వ్యవసాయ భూములను ఇప్పటికే కొనుగోలు చేశారు.



వికారాబాద్ పరిధిలోని ఓ వెంచర్

బీసీ వసతి గృహాల్లో ఘనంగా పూలే జయంతి



కొడంగల్: పూలేకు నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు, బీసీ సంఘ నాయకులు

కొడంగల్, నమస్తే తెలంగాణ : సావిత్రి పూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక బీసీ బాలికల, బాలుర వసతిగృహాల్లో బీసీ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మొదటి పాఠశాల, మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్తగా ఎన్నో మేల్కొలుపు కార్యక్రమాలను చేపట్టిన ఘనత పూలేకు దక్కిందన్నారు. ఆడపిల్లల చదువుకు ప్రాధాన్యత కల్పించి, వారి మనుగడ కోసం ఎంతో సేవలు చేపట్టిందన్నారు. ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమెను స్మరించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సయ్యద్ షుకూర్, తాండూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రవి కుమార్, సర్దార్ పటేల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఎన్ రాజులతో పాటు ఆయా వసతి గృహాల సిబ్బంది పాల్గొన్నారు.



బొంరాస్‌పేటలో పూలేకు నివాళి అర్పిస్తున్న నేతలు

బొంరాస్‌పేటలో

బొంరాస్‌పేట : దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని గురువారం మండల కేంద్రంలో టీమాస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. భూలక్ష్మీ దేవాలయం చౌరస్తాలో పూలే చిత్రపటానికి టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బుస్స చంద్రయ్య, కొత్తూరు చంద్రయ్య పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మహిళలు చదువుకోరాదనే మూఢనమ్మకాన్ని పారద్రోలి పాఠశాలలు ఏర్పాటు చేసి వారికి చదువు నేర్పిన గొప్ప యోధురాలు అని కొనియాడారు. సావిత్రీబాయి పూలే ఒక చదువుల తల్లి అని అన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని బాలికలు చదువుకుని పైకి రావాలన్నారు. కార్యక్రమంలో నర్సింహులు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ



పాఠశాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

బొంరాస్‌పేట : మండలంలోని చిల్‌ముల్‌మైలారం గ్రామంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను ఎంపీడీఓ హరినందనరావు గురువారం తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. బాత్‌రూంలు, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని పాఠశాల హెచ్‌ఎం బాబుసింగ్‌కు సూచించారు. వంటగదికి వెళ్లి పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనాలు ఉపయోగంలోకి తీసుకోవాలి: బీజేపీ

దౌల్తాబాద్: దౌల్తాబాద్ మండలంలోని నిరుపయోగంగా ఉన్న పంచాయతీ భవనలను ఉపయోగంలోకి తీసుకురావాలని బీజేపీ నాయకులు కూర వెంకటయ్య డిమాండ్ చేశారు. 2012 నుంచి 2016 సంవత్సరంలో అంతారం, నీటూర్, మాటూర్, గుండేపల్లి, దౌల్తాబాద్ తదితర గ్రామాల్లో నిర్మించిన భవనాలను ఉపయోగంలోకి తీసుకుంటూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు ఎంతో మేలు చేకురుతుందన్నారు.

ఇప్పటికే మండలంలోని చాలా గ్రామాల్లో పంచాయతీ భవనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందన్నారు.అలాగే అధికారులు మండలంలోని పంచాయతీ భవనాలు లేని, శిథిలావస్థలో చేరిన భవనాలను తొలగించి నూతన భవనాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరీ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు గాను కేవలం 8 గ్రామా పంచాయతీ భవనాలు మాత్రమే నూతన భవనాలు నిర్మించారని గుర్తు చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీ భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.

శబరిమలకు తరలిన అయ్యప్ప భక్తులు

కొడంగల్, నమస్తే తెలంగాణ : అయ్యప్ప మాల ధారణ ధరించి 41 రోజులు కఠిన దీక్ష చేపట్టిన అయ్యప్ప భక్తులు స్వామిని దర్శించుకునేందుకు ఇరుముడితో శబరిమలకు బయలుదేరినారు. గురువారం స్థానిక మహదేవుని ఆలయ ప్రాంగణంలో ఘనంగా అయ్యప్ప ఇరుముడి మహోత్సవం కొనసాగింది. ఉమాపతిగౌడ్, నింగమూర్తి పాండురంగం(నారికేళస్వామి) గురుస్వాములు శమరిమలకు బయలుదేరుతున్న అయ్యప్పలకు ఇరుముడిని కట్టి యాత్రకు సాగనంపారు. ఈ సందర్భంగా ఆలయంలోని మహదేవుడికి అయ్యప్పలు పంచామృతాభిశేకం, బిల్వార్చన, అష్టోత్తర శతనామావళి, రుద్రాభిశేకం నిర్వహించి ఇరుముడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కన్నెస్వాములు అనంతప్రసాద్, నరేష్ కుమార్, నరేందర్ ఘంట స్వామి కాన్కుర్తి రమేష్, గురుస్వాములు బొంపగుల రత్నం, కాన్కుర్తి నర్సిరెడ్డిలు అయ్యప్ప ఇరుముడిని శిరస్సున ధరించి అయ్యప్ప యాత్రకు ప్రత్యేక వాహనంలో బయలుదేరారు. శబరిమలకు తరలుతున్న అయ్యప్పలకు స్థానిక భక్తుడు పృధ్వీరాజ్ బిక్ష ఏర్పాటు చేసి స్వాముల సేవ చేపట్టుకున్నాడు. అయ్యప్పలను చూసే కాంతిమలై కొండపై ఉన్న ఆ అయ్యప్పను దర్శించుకున్నత మహదానందంగా ఉందని భక్తులు పొంగిపోయారు. అదేవిధంగా నేటి నుంచి శివమాలధారణ ప్రారంభం కావడంతో ఆలయ ప్రాంగణంలో అయ్యప్పలు, శివస్వామిలతో కిక్కిరిసిపోయింది.



అయ్యప్పలకు ఇరుముడి కడుతున్న గురుస్వాములు

మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి

దౌల్తాబాద్: మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో అర్హులైన లబ్ధిదారులకు మరుగుదొడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారి సుధాకర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పటికే చాలా గ్రామాల్లో సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు చేపట్టినప్పటి నుంచి మరుగుదొడ్ల నిర్మాణాల ఏర్పాటుకు ప్రజలు మొగ్గుచూపుతున్నారని గుర్తు చేశారు.ప్రతి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్, సాంకేతిక సహాయకులు మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలు మరుగుదొడ్ల ఏర్పాటుతో ప్రజలకు ఉపయోగం ఉంటుందన్నారు. మహిళలు బహిర్భూమికి వెళ్లకుండా మరుగుదొడ్లను ఉపయోగించాలని కోరారు.ప్రతి గ్రామంలో నిర్మించిన వాటికి బిల్లు అందించేందుకు తగు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.

బీసీ వసతి గృహానికి కాంపౌండ్ నిర్మాణం చేపట్టాలి

దౌల్తాబాద్: దౌల్తాబాద్ మండల కేంద్రంలోని బీసీ వసతి గృహానికి కాంపౌడ్ నిర్మాణం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల విద్యార్థి జేఏసీ నాయకులు పులీందర్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నూతన వసతి గృహం ఏర్పాటు చేసి 5 సంవత్సరాలు దాటినా అధికారులు పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. కాంపౌడ్ నిర్మాణం లేక వసతి గృహ ఆవరణలోకి పందులు, కుక్కలు, పశువులు సంచరిస్తుంటాయన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి వసతి గృహానికి కాంపౌడ్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మహిపాల్, రాజు , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు దివ్యాంగులకు బస్‌పాస్ శిబిరం

బొంరాస్‌పేట : మండలంలోని దివ్యాంగులకు శనివారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని ఏకేపీ కార్యాలయంలో బస్‌పాస్ శిబిరం ఏర్పాటు చేసినట్లు పరిగి ఆర్టీసీ డిపో మేనేజరు మోహన్‌రావు, ఏకేపీ ఏపీఎం వెంకటాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు తమ సదరం సర్టిఫికెట్, ఒక ఫొటో, రూ.30లు తీసుకుని శిబిరానికి రావాలని వారు తెలిపారు. దివ్యాంగులకు రాయితీ బస్‌పాస్‌లు అందజేస్తామని, అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొడంగల్, బొంరాస్‌పేటలలో సబ్సిడీపై జింక్

కొడంగల్, నమస్తే తెలంగాణ : పంటసాగులో ఏర్పడే జింక్ లోపాన్ని అధిగమించేందుకు గాను ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై జింక్‌ను అందజేయడం జరుగుతుందని ఏడీఏ వినయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో సబ్సిడీపై జింక్ సల్ఫేట్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. 50శాతం సబ్సిడీతో ధర రూ.196లకు 10 కేజీల జింక్ సల్ఫేట్ లభిస్తుందన్నారు. రైతులు పాస్‌బుక్, ఆధార్‌కార్డులతో కార్యాలయాన్ని సంప్రదించి జింక్ సల్ఫేట్‌ను కొనుగోలు చేయాలని సూచించారు. ఏఈవో పరశురాం పాల్గొన్నారు.

బొంరాస్‌పేటలో

బొంరాస్‌పేట : మండలానికి వంద క్వింటాళ్ల జిప్సం వచ్చిందని కావలసిన రైతులు తీసుకెళ్లాలని మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి తెలిపారు. 10 కిలోల జిప్సంకు రూ.200లు చెల్లించాలని ఆయన తెలిపారు. మండలంలో చౌడు నేలలు అధికంగా ఉన్నాయని పంటలకు జిప్సం వాడితే జింకు లోపాన్ని నివారించవచ్చని ఏఈఓలు మోహినొద్దీన్, భార్గవి, రేణుక, రమేష్ తెలిపారు.

బాలికను బడిలో చేర్పించిన సీఆర్‌పీ



కళావతిని కేజీబీవీలో చేర్చుకుంటున్న ఎస్ఓ రాధిక

బొంరాస్‌పేట : బడిబయట ఉన్న బాలికను సీఆర్‌పీ బావుసింగ్ గురువారం కేజీబీవీలో చేర్పించారు. మండలంలోని మెట్లకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని దీప్లానాయక్ తండాకు చెందిన కళావతి 2015లో తండాలోని పాఠశాలలో 5వ తరగతి చదివి బడి మధ్యలో మానేసింది. తల్లిదండ్రులు బతుకుదెరువు కోసం పూణేలో ఉంటుండగా బాలిక మేకలు మేపడానికి వెళ్లేది. గురువారం కళావతి తాను చదువుకుంటానని తండాలోని పాఠశాల హెచ్‌ఎం నరేందర్ వద్దకు వెళ్లి చెప్పగా ఆయన సీఆర్‌పీ బావుసింగ్‌కు సమాచారం ఇచ్చాడు. సీఆర్‌పీ వెంటనే ఆ బాలికను తీసుకెళ్లి చెట్టుపల్లితండాలో ఉన్న కేజీబీవీలో ఆరవ తరగతిలో చేర్పించాడు. బడి మధ్యలో మానేయకుండా బాగా చదువుకోవాలని ఎస్ఓ రాధిక, సీఆర్‌పీ సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివాలయంలో పూజలు చేసిన శివస్వాములు



శివాలయంలో పూజలు చేస్తున్న శివస్వాములు

బొంరాస్‌పేట:చిల్‌ముల్‌మైలారం గ్రామంలో గురువారం యువకులు శివమాలలు ధరించారు. శివాలయంలో పూజారి మడపతి వినయకుమార్‌స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి యువకులకు మాల ధారణ చేశారు. మాలలు ధరించిన వారిలో శ్రావణ్‌కుమార్, శివయోగిస్వామి, మహేష్‌కుమార్‌స్వామి, రవీందర్‌చారి, ఆనంద్, ఆంజనేయులు, అనంతరాములు ఉన్నారు.

సాలిండాపూర్ ముదిరాజ్ సంఘం కమిటీ ఎన్నిక

బొంరాస్‌పేట : మండలంలోని సాలిండాపూర్ గ్రామంలో గురువారం ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా రాములు, ఉపాధ్యక్షునిగా బిచ్చప్ప, ప్రధాన కార్యదర్శిగా అంజిలయ్య, కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా మల్లప్ప, సభ్యులుగా హన్మయ్య, పెంటయ్య, దస్తయ్య, సురేశ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల ముదిరాజ్ సంఘం నాయకులు తిరుపతయ్య, వెంకటయ్య, రమేష్, వేమన, రవీందర్, అనిల్, బాలప్ప పాల్గొన్నారు. ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కరించుకోవడానికి అందరూ కలిసిరావాలని వారు పిలుపునిచ్చారు.



ముదిరాజ్ గ్రామ కమిటీ సభ్యులు

పరిగి

ntnews.com ntvikarabad.com

చిట్యాల్ పాఠశాలను సందర్శించిన ఎంఈవో

పరిగి రూరల్ : 'మధ్యాహ్నమే మూసివేసిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల' అంటూ నమస్తే తెలంగాణలో బుధవారం ప్రచురితమైన కథనానికి పరిగి మండల విద్యాధికారి కె.అంజిలయ్య స్పందించారు. గురువారం మండల పరిధిలోని చిట్యాల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఎందుకు బుధవారం మధ్యాహ్నం పాఠశాలను మూసివేయాల్సి వచ్చిందని ప్రధానోపాధ్యాయులు ఎండీ ఉస్మాన్ అలీని ప్రశ్నించారు. గ్రామ సర్పంచ్‌తో పాటు పలువురు గ్రామస్తుల సమక్షంలో ఎంఈవో విచారణ చేశారు. ఇందుకు సంబంధించిన నివేదికను పూర్తి సమాచారం వచ్చాక ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

టీఆర్ఎస్ హయాంలో అభివృద్ధికి పెద్దపీట

పార్టీ నాయకుడు కొప్పుల మహేశ్‌రెడ్డి

పరిగి, నమస్తే తెలంగాణ : టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని టీఆర్ఎస్ నాయకుడు కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. గురువారం పరిగిలో ఎమ్మెల్సీ నిధులు 5లక్షలతో చేపట్టిన మురికి కాలువ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ఏసీడీపీ, ఎమ్మెల్సీ నిధులను 3 కోట్ల రూపాయలకు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు డబుల్ రోడ్డు నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించిందన్నారు. ప్రతి గిరిజన తండాకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలనే ఆలోచనతో మొదటి విడుతలో కొన్ని తండాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. మన్నెగూడ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు జాతీయ రహదారి నిర్మాణానికి సీఎం కేసీఆర్ కేంద్రం ద్వారా నిధులు మంజూరు చేయించారన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో పరిగి ప్రాంతంలోని ప్రజల హృదయాల్లో కేసీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఎమ్మెల్సీ నిధులతోనూ గ్రామాలలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.ఆంజనేయులు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మీర్ మహమూద్అలీ, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు బీ.రవికుమార్, ఎంఏ రహీమ్, జి.రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మురికికాలువ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కొప్పుల మహేశ్‌రెడ్డి

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి


-ఎంపీడీవో నాగప్రత్యూష



మరుగు దొడ్ల నిర్మాణం కోసం ముగ్గు వేయిస్తున్న ఎంపీడీవో

దోమ : ప్రతి ఇంటి ముందు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని ఇంటి యజమానులు మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని దోమ మండల ఎంపీడీవో నాగప్రత్యూష సూచించారు. గురువారం ఆమె దోమ మండలం బాసుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పర్యటించారు. ఉపాధి హామీ పథకం కింద లబ్ధిదారులు నిర్మించుకుంటున్న వ్యక్తిగత మరుగుదొడ్లకు ముగ్గు వేసే కార్యక్రమంలో ఆమె మండల కార్యాలయ సూపరింటెండెంట్ హరినాథ్‌గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. ఆమె వెంట సర్పంచ్ అనంతయ్య, పంచాయతీ కార్యదర్శి జైకిషన్ తదితరులు ఉన్నారు.

శివదీక్షలు చేపట్టిన భక్తులు



పాంబండ ఆలయంలో శివమాలను ధరించిన భక్తులు

కులకచర్ల : మండల పరిధిలోని బండవెల్కిచర్ల శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గురువారం శివభక్తులు భారీసంఖ్యలో శివదీక్షలు చేపట్టారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 200మందికి పైగా భక్తులు ఒక్కరోజే శివదీక్షలు చేపట్టారు. 41రోజుల పాటు దీక్షలు నిర్వహించేందుకు శివమాలలు ధరించారు. శివస్వాములకు దేవాలయ పూజారి పాండు మాలధారణ చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు చెన్నయ్య, రాఘువేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఏఈఈపై దాడిచేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి'

పరిగి, నమస్తే తెలంగాణ : నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్‌లో పంచాయతీరాజ్ ఏఈఈగా పనిచేస్తున్న మహేందర్‌పై దాడికి పాల్పడిన అమ్రాబాద్ మండలం తిర్మలాపూర్ గ్రామ సర్పంచ్ భర్తపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆయనను అరెస్టు చేయాలని తెలంగాణ పంచాయతీరాజ్ ఇంజినీర్ల సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు తాల్క అంజయ్య, కార్యదర్శి ఆడెపు రాజు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు మధు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏఈఈపై దాడి చేయడాన్ని వారు ఖండించారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు.

హమ్మయ్య... తెరుచుకున్న బ్యాంకు

- ఖాతాదారులకు తప్పిన తిప్పలు



ఖాతాదారులకు కోడ్ నెంబర్లు ఇస్తున్న మేనేజర్ ఉష

దోమ : బీఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ లేక 50 రోజులకు పైగా దోమలోని ఎస్‌బీఐ బ్యాంకులో లావాదేవీలు జరుగకపోవడంతో బ్యాంకు ఖాతాదారులు పడరాని పాట్లు పడ్డారు. మంగళవారం నుంచి బీఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ రావడంతో లావాదేవీలు రెండురోజులుగా జరుగుతున్నాయి. దీంతో ఖాతాదారులు బ్యాంకులో కిక్కిరిసిపోతున్నారు. మిషన్ భగీరథ పనుల్లో భాగంగా మండల పరిధిలోని బాసుపల్లి, బొంపల్లి, శివారెడ్డిపల్లి గ్రామాల సమీపంలో పైపులైన్ల నిర్మాణం కోసం గుంతలు తవ్వగా బీఎస్ఎన్ఎల్ కేబుల్స్ తెగిపోయి 50 రోజులకు పైగా బ్యాంకులో లావాదేవీలు నిలిచిపోయాయి. శాటిలైట్ ద్వారా కొంతమేర లావాదేవీలు జరిగినా వ్యాపారులు, ఉద్యోగస్తులు లావాదేవీలు జరుగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

నూతన టెక్నాలజీ...

ఎస్‌బీఐలో ప్రతి ఖాతాదారుడికి బార్‌కోడ్ ఖాతా బుక్కుకు అంటించి ఇవ్వడంతో ఏటీఎంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యంత్రంలో ఖాతా బుక్కులు పెడితే బ్యాలెన్స్ వివరాలతో ప్రింట్ వస్తుంది. ఈ విధానం దోమలో గురువారం నుంచి ప్రారంభం కావడంతో ఖాతాదారులు ఏటీఎంలో తమ బ్యాలెన్స్ వివరాలను తెలుసుకుంటున్నారు. గత రెండునెలలుగా పనిచేయని ఏటీఎం కూడా గురువారం ప్రారంభమైంది.

చౌడాపూర్‌లో ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

కులకచర్ల : చౌడాపూర్ గ్రామ ఉన్నత పాఠశాల ఆవరణలో చౌడాపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో చౌడాపూర్ కాంప్లెక్స్ స్థాయి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్‌రావు, డీసీఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, ఎంఈవో అబీబ్ హైమద్, లఖ్నాపూర్ శ్రీను, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉమాపతిరెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కరుణాకర్, అశోక్, రమేశ్, చెన్నయ్య, రాములు, దాసు, వెంకటయ్య, సంఘ సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

కులకచర్ల : గ్రామ పంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని కులకచర్ల ఎంపీడీవో తారిక్ అన్వర్ అన్నారు. గురువారం కులకచర్ల మండల పరిధిలోని లింగంపల్లి గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రాన్ని, గ్రామ పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ప్రతి పనికి సంబంధించిన పనుల వివరాలను రికార్డులలో నమోదు చేయాలని అన్నారు. లేదంటే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ, పంచాయతీ కార్యదర్శి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

-ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి



శివరాజ్ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి

పరిగి రూరల్ : సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైదని ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చిట్యాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు ఎస్.శివరాజ్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసినప్పుడు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. చిట్యాల్ ఉన్నత పాఠశాల ప్రహరీకి ఐదు లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అనంతరం శివరాజ్ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణారెడ్డి, నాయకులు గోవర్ధన్, విజయ్‌కుమార్, ఉస్మాన్ అలీ, వెంకటయ్య, మధుసూదన్, శివరాం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కరణం ప్రహ్లాదరావు తదితరులు

పరిగి, నమస్తే తెలంగాణ : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) పరిగి నియోజకవర్గం వారు రూపొందించిన క్యాలెండర్‌ను గురువారం పరిగిలోని జడ్పీహెచ్‌ఎస్ నెం.1 ఆవరణలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాదరావు, మండల విద్యాధికారి కె.అంజిలయ్య, తపస్ జిల్లా అధ్యక్షుడు జాక వెంకటేశం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తపస్ జిల్లా కార్యదర్శి మహేంద్ర బహదూర్, జంగయ్య, చంద్రమౌళి, సంతోష్, వివిధ మండలాల నాయకులు లక్ష్మయ్య, గోపాల్, రమేశ్, బాలకృష్ణ, చంద్రశేఖర్, శ్రీనివాస్, కృష్ణ, సాయిబాబా, లక్ష్మీనర్సింహ, నవీన్‌కుమార్, బీజేపీ జిల్లా కార్యదర్శి రాంచందర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోతకు వచ్చిన వేరుశనగ పంటలు

దోమ : వర్షాలు ఈసారి సమృద్ధిగా కురవడంతో మండల పరిధిలోని రైతులు వేరుశనగ పంటలను సెప్టెంబర్ మొదటివారం నుంచే సాగు చేయడంతో మండల పరిధిలోని పలు గ్రామాల్లో పంట కోతకు వచ్చింది. దిర్సంపల్లి, లింగన్‌పల్లి, బడెంపల్లి, కిష్టాపూర్, మల్లేపల్లి, కొండయ్యపల్లి, దాదాపూర్, గుండాల, మోత్కూర్, ఐనాపూర్, దోమ గ్రామాల్లో పంటను ఈ రబీలో నాలుగు వేల ఎకరాలకు పైగా సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ సిబ్బంది అంచనా వేశారు. సెప్టెంబర్ మాసం ప్రారంభంలోనే విత్తిన వేరుశనగ పంటలు కోతకు వచ్చాయి.

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 6.00, 9.15PM
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్- కొత్తపేట 11,15AM
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి- టోలిచౌకి 11.00AM
స్వప్న 35 ఎంఎం ఎ/సి- ఆబిడ్స్ 11,30 AM
రాఘవేంద్ర కాంప్లెక్స్- మల్కాజ్‌గిరి 11.15AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి- ఉప్పల్ 11.15 AM
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 AM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50 AM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 5.30 PM

పరమేశ్వర్ 70 ఎంఎం ఎ/సి- షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి- నిర్మల్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి- మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి- ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి- జనగాం
శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి- సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఎ/సి- తాండూర్

SRI VENKATESHWARA FILMS RELEASE

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30 PM, 9.45 PM
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
జిపిఆర్-కూకట్‌పల్లి 4.20
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.35, 10.30
M CUBE - అత్తాపూర్ 1.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
సినీప్లానెట్ - కొంపల్లి 1.30
సినీటౌన్ - మియాపూర్ 9.15
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 4.30

ఆరాధన - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00
నర్తకి 70ఎంఎం- అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
రుక్మిణి - పటాన్‌చెరువు 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 2.00, 6.00, 9.00PM
విజేత - బోరబండ 11.00, 2.00, 6.00, 9.00
శారద - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00

మరియు మీ అభిమాన థియేటర్లలలో.... ASIAN ENTERPRISES

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ -నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : అనుకున్న పనులు సమయానికి పూర్తి కాకపోవటం లేదా అనుకోని అడ్డంకులు రావటం వలన మానసికంగా చికాకుకు, కలతకు లోనవుతారు. మీ స్నేహితుల కారణంగా సమస్య కొంత తగ్గుతుంది. మీ పిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. ఆర్థిక సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

వృషభం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకుని అవమానం పాలవకండి.

మిథునం మీ మనసు, ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనాలోచిత నిర్ణయాల కారణంగా ఆత్మీయులతో వివాదాలు ఏర్పడటం కానీ, వారి కోపానికి గురవటం కానీ జరగవచ్చు. ఉద్యోగం , పని విషయంలో నిర్లక్ష్యం చేయకండి. మీ బంధువులలో ఒకరి నుంచి అనుకోని సాయాన్ని పొందుతారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఆర్థిక విషయాలు పెద్దగా అనుకూలించవు.

కర్కాటకం : ఇతరులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. మీ మాటతీరు కానీ, వ్యవహార శైలికానీ ఎదుటివారిని ఇబ్బంది పెట్టే అవకాశముంది. వివాదాల్లో తలదూర్చకండి, దాని కారణంగా మీ ఆత్మీయులు దూరమయ్యే అవకాశముంటుంది. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది.

సింహం : మీ స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. మీ జీవితభాగస్వామి మీకు అనుకోని బహుమతి అందించే అవకాశమున్నది. ఉద్యోగ విషయంలో సామాన్యదినం. ఎక్కువసేపు ఇంటిలో ఉండాలని, కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు.

కన్య : ఈ రోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. ఖర్చులు పెరిగే అవకాశముంటుంది. మీ కుటుంబ సభ్యుల కొరకు లేదా విలువైన వస్తువులు కొనుగోలు చేయటం కొరకు ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. మీ మాట కారణంగా ఇబ్బందులు వచ్చే అవకాశముంటుంది.

తుల : ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. అనుకోని విధంగా డబ్బురావటం కానీ, లేదా మిత్రులు, బంధువుల ద్వారా ఆర్థిక సహాయం అందటం కానీ జరుగుతుంది. మీరు తలపెట్టిన పనులు సులువుగా పూర్తి చేయగలుగుతారు. ఉద్యోగంలో కానీ వ్యాపారంలో కానీ అనుకోని శుభపరిణామాలుంటాయి.

వృశ్చికం : మీ వ్యాపార లేదా ఉద్యోగ సంబంధ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. అలాగే విదేశీయానం గురించి కానీ, ఉద్యోగంలో మార్పు గురించి కానీ మీరు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్థి సంబంధ వ్యవహారాలకు, పై అధికారులను కలవటానికి అనుకూల దినం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

ధనుస్సు : దూరప్రదేశం నుంచి వచ్చిన మిత్రులను కానీ, చిన్ననాటి మిత్రులను కానీ కలుసుకుంటారు. అలాగే విదేశీయానానికి సంబంధించి ఒక ముఖ్యసమాచారాన్ని అందుకుంటారు. పని ఒత్తిడి కారణంగా అలసటకు గరవుతారు. అనుకోని ఖర్చులు అవుతాయి. ఆధ్యాత్మిక క్షేత్రదర్శనం చేసుకుంటారు.

మకరం : చేపట్టిన పనుల్లో అనుకోని ఆటంకాలు ఎదురవుతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. మానసికంగా ఒత్తిడికి లోనవుతారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. అపార్థాల కారణంగా బంధువులతో వివాదాలు ఏర్పడతాయి. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మీ పిల్లల గురించి శుభవార్త వింటారు.

కుంభం : ఈ రోజు మీ వృత్తికి సంబంధించిన ఒప్పందాలు పూర్తి చేస్తారు. కొత్త ప్రాజెక్టులు కాంటాక్టులు పూర్తి చేస్తారు. మీ వ్యాపార భాగస్వామితో వ్యవహరం చేసేటప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర అపోహలకు తావివ్వకండి. మీ జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో అనుకూల ఫలితాలు ఏర్పడతాయి.

మీనం : ఈ రోజు మీరు చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. ఆవేశానికి, అత్యుత్సాహానికి పోకుండా పనులు పూర్తి చేయండి. మీ పై అధికారులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్త అవసరం. మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. బ్యాంకు లేదా వ్యక్తుల నుంచి రావలసిన ఆర్థిక సహాయం అందుతుంది.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

యువత వివేకానందస్వామిని ఆదర్శంగా తీసుకోవాలి

మర్పల్లి : యువత వివేకానందస్వామిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం వివేకనంద 156వ జయంతి సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థులకు కబడ్డీ, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రమ శిక్షణతో చదువుకొని, మంచి అలవాట్లు అలవర్చుకున్నప్పుడే ఉన్నత స్థాయి ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. యువత చెడు మార్గానికి తావివ్వకుండా మంచి మార్గాన్ని ఎంచుకున్నప్పుడే నలుగురిలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. వివేకానందస్వామి చిన్న తనం నుంచే ఆధ్యాత్మిక చింతన అలవర్చుకొని మహోన్నత స్థాయికి ఎదగడంతోనే ప్రపంచంలో మంచి గుర్తింపు వచ్చిందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మహేశ్, మండల కన్వీనర్ మధుకర్, విద్యార్థులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థినులు

జానపదా కళాకారుడు 'అశోక్'కు జాతీయ అవార్డు



తాండూరు టౌన్: ఒడిస్సా జాన్స్ కల్చరర్ సెంటర్, జగన్నాథ్ మందిర్ న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో 'సంస్కృతిక్ సంఖలన్-2017' పోటీలను రెండు రోజుల క్రితం ఢిల్లీలో నిర్వహించారు. కార్యక్రమంలో తాండూరు నుంచి పాల్గొన్న జానపదా కళాకారుడు అశోక్ జానపద నృత్యం ఓపెన్ కేటగిరిలో చక్కటి పోతురాజు ప్రదర్శన ఇచ్చి జాతీయ స్థాయిలో మొదటి బహుమతిని సాధించాడు. గల్లి నుంచి ఢిల్లీదాక వెళ్లి చక్కటి ప్రదర్శన కనబర్చి జాతీయ స్థాయిలో మొదటి బహుమతి సాధించిన అశోక్‌ను గురువారం తాండూరు వాసులు అభినందించారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన సలావుద్దీన్ బృందం

బంట్వారం : మారుమూల మండలం నుంచి యువజనోత్సవాల్లో సత్తా చాటేందుకు రాష్ట్ర స్థాయికి సలావుద్దీన్ బృందం ఎంపికవడంపై పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, బొపునారం సర్పంచ్ పద్మమ్మ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గువారం మండల కేంద్రంలో బృందాన్ని వారు అభినందించారు. ఇప్పటి వరకు మండలం అన్ని రంగాల్లో వెనకబడిందని, అభివృద్ధికి నోచుకొలేదని చెప్పుకొన్న వారికి సాంస్కృతిక విభాగాల్లో ముందున్నామని సమాధానం చెప్పమన్నారు. బుధవారం వికారాబాద్‌లో జరిగిన 'జిల్లా స్థాయి యువజనోత్సవాలు' కార్యక్రమంలో బొపునారం గ్రామానికి చెందిన సలావుద్దీన్ బృందం ప్రదర్శించిన తెలంగాణ సాంస్కృతిక కళారూపానికి మొదటి బహుమతి వరించింది. ప్రథమ విజేతలను రాష్ట్ర స్థాయి యువజనోత్సావాలకు పంపెందుకు గాను జిల్లా యువజన క్రీడల శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. మండల పేరు జిల్లాను దాటి రాష్ట్ర స్థాయిలో వెలగనుందని ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో సైతమ మొదటి బహుమతిని వారు సాధించాలని అకాంక్షించారు.



మొదటి బహుమతి అందుకుంటున్న బృందం

రికార్డుల పరిశీలన

వికారాబాద్ టౌన్ : గురువారం వికారాబాద్ పురపాలక సంఘంలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2018లో భాగంగా కేంద్ర పరిశీలకులు ఎ.రవి, మాణిక్యం రికార్డులను పరిశీలించారు. కేంద్రం నుంచి వచ్చిన పరిశీలకులు పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రజలతో మాట్లాడి క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని ప్రజలకు ఏ విధంగా అవగాహన కల్పించారో తెలుసుకోవడం జరిగింది. రికార్డుల పరిశీలన కార్యక్రమం శుక్రవారం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సత్యనారాయణ, మేనేజర్ నరేశ్‌కుమార్, అసిస్టెంట్ ఇంజినీర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

పూడూరు : తిర్మలపూర్ గ్రామ పంచాయతీ నుంచి వేరుగా రాకంచర్ల గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ వరలక్ష్మికి రాకంచర్లను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం 500 జనాభ ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడంపై ఆయన అభినందనీయమన్నారు.

మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ టీమ్ ఎంపిక

శామీర్‌పేట: మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ టీమ్‌ను ఎంపిక చేసినట్లు మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆర్.ప్రభుకుమార్, కార్యదర్శి బీఈ.స్టాన్లీజాన్స్ గురువారం తెలిపారు. ఈనెల 8, 9వ తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించనున్న 4వ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో టీమ్ సభ్యులు పాల్గొంటారని పేర్కొన్నారు. అండర్ -14 బాలుర విభాగంలో 800 మీటర్ల రన్నింగ్ రమేష్ సింహ, బాలికల విభాగంలో సిరి వెన్నెల, 600 మీటర్లు అండర్-12 బాలుర విభాగంలో సంకీత్‌గౌడ్, బాలికల విభాగంలో ప్రియాతివారీ, అండర్-10 బాలుర విభాగంలో సిద్ధార్థ, షాట్‌పుట్ అండర్ -14 బాలుర విభాగంలో భవానీశంకర్, బాలికల విభాగంలో చంద్రకళ, అండర్-12 విభాగంలో కె.మేగ్న, లాంగ్ జంప్ అండర్ -12 బాలుర విభాగం సంకీత్‌గౌడ్, సాయి స్మృతి, అండర్-14 బాలుర విభాగం మనిహర్షిత్, బాలికల విభాగంలో మనస్వీ, హై జంప్ అండర్-14 బాలుర విభాగంలో అభిషేక్‌సింగ్, బాలికల విభాగంలో లక్ష్మి, అండర్-12 విభాగంలో చంద్రశేఖర్, 300, 80 మీటర్ల రన్నింగ్‌లో నాగరాజు, 200,400 మీటర్ల రన్నింగ్ పలక్‌గులేరియ, 80 మీటర్ల రన్నింగ్ నిహారిక, 100 మీటర్లు రాహుల్‌నాయక్, 100, 200 మీటర్లు చాతనకట్టి, 200 మీటర్లు తేజశ్విని, 60 మీటర్లు రితుపాల్‌లను ఎంపిక చేసినట్లు ప్రకటించారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

జిల్లా పశువైద్యాధికారి పరమేశ్వర్‌రెడ్డి



నారాయణపూర్‌లో గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న జిల్లా పశువైద్యాధికారి పరమేశ్వర్‌రెడ్డి.

శామీర్‌పేట: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని జిల్లా పశువైద్యాధికారి పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గురువారం జిల్లా పశుసంవర్ధక శాఖ-సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా పశువులకు వేయంచాలన్నారు. అనంతరం గ్రామానికి చెందిన 19 మంది ఎస్సీ రైతులకు ఉచితంగా గడ్డి విత్తనాలు పంపిణీ చేశారు. 255 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడంతో పాటు 156 పశువులకు, 56 గొర్రెలు, 36 మేకలకు వైద్యం చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో మూడుచింతల్‌పల్లి పశువైద్యులు తిరుపతి, సత్యసాయి సేవా సమితి డాక్టర్ కృష్ణ, పున్నయ్య, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా పరమేశ్వర్‌రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్ :మేడ్చల్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా పరమేశ్వర్‌రెడ్డి పూర్తి స్థాయి పదవీ బాధ్యతలు స్వీకరించారు.కొన్ని రోజులుగా పశు సంవర్ధక శాఖ జిల్లా ఇన్‌చార్జి ఏడీగా ఉన్న పరమేశ్వర్‌రెడ్డి గురువారం పూర్తి స్థాయి బాధ్యతలను తీసుకోవడంపై పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి



మహిళా పారిశ్రామిక వేత్తలు తయారు చేయించిన జ్యూట్ బ్యాగులను పరిశీలిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి తదితరులు

పేట్‌బషీరాబాద్: మహిళల సంక్షేమానికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బాచుపల్లి మండలం ప్రగతినగర్‌లోని అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఇండియా (ఎలీప్‌లో)ను ఆమె మెదక్ మున్సిపల్ పాలకవర్గంతో కలిసి గురువారం సందర్శించారు. ఈసందర్భంగా మహిళా పారిశ్రామిక వేత్తలు ప్లాస్టిక్‌తో కాకుండా కాగితం, జనపనార, మట్టితో తయారు చేసిన పులు తయారీలను తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ ఎలీప్‌లో కేవలం మహిళల అభివృద్ధి కోసం నిర్వాహకులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. 45 వేలకు పైగా మహిళలకు ఉపాధి మార్గాలను చూపి స్వతాహగా పరిశ్రమలు నెలకొల్పే స్థాయికి చేర్పించడం మహిళా లోకానికే గర్వకారణమన్నారు.ఇలాంటి నైపుణ్యాతలను గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించేలా నిర్వాహకులు అవగాహస సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. సీఎం కేసీఆర్ దృష్టికి తీసకెళ్లి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో మహిళల పారిశ్రామికవాడ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, వైస్ చైర్మన్ రాగి అశోక్, ఎలీప్ అధ్యక్షురాలు కె.రమాదేవి, సర్వీస్ సొసైటీ చైర్‌పర్సన్ బి.విజయలక్ష్మి, కార్యదర్శి కవితారాజేశ్, టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

15లోపు భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి చేయాలి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఎంవీరెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్: జిల్లా వ్యాప్తంగా ఈనెల 15వ తేదీ లోపు భూ రికార్డుల ప్రక్షాళన ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఎంవీరెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో రెవెన్యూ ఉద్యోగుల పని తీరుపై సరైన విధంగా అజామాయిషి లేదని ఆర్డీఓలు,తహసీల్దార్లపై అసంతృప్తిని వ్యక్తం చేశారు.జిల్లాలో ప్రభుత్వ భూముల ఆక్రమణ,అక్రమ లేఔవుట్లు,అక్రమ ఇసుక,మట్టి తవ్వకాలు వాటి రవాణాపై స్పందించని ఆర్ఐ,వీఆర్వోలపై త్వరలో చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.డబుల్‌బెడ్‌రూ ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. జిల్లాలో 'డబుల్ ఇండ్ల' లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా జరుగుతుందన్న నమ్మకాన్ని దరఖాస్తుదారులకు కల్పించాలని కలెక్టర్ సూచించారు.భూ రికార్డుల ప్రక్షాళనలో ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా నిబంధనలు తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు.భూదాన్ భూములు,వక్ఫ్ బోర్డు స్థలాలు,ఆలయ భూములపై సంబంధిత అధికారులతో తనిఖీలు నిర్వహించడంతో పాటు కోర్టుల్లో ఉన్న రెవెన్యూ భూముల కేసుల పరిష్కారానికి జ్యూడీషియల్ అధికారులను ఉపయోగించుకోవాలని కలెక్టర్ అన్నారు.దీంతో పాటు ఆక్రమణలో ఉన్న 'సీలింగ్ సరప్లస్ ల్యాండ్స్'క్రయ విక్రయాల రిజిస్ట్రేషన్‌ల నిలుపుదలకు రెవెన్యూ అధికారుల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో జేసీ ధర్మారెడ్డి,రెవెన్యూ అధికారులు పలువురు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో రెవెన్యూ అంశాలపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంవీరెడ్డి

10లోపు ఓటరు జాబితా సవరణ అభ్యంతరాలు పరిష్కరించాలి

జిల్లాలో జీహెచ్ఎంసీ పరిధిలోని ఉప్పల్,మల్కాజ్‌గిరి,కుత్బుల్లాపూర్,మల్కాజ్‌గిరి,కూకట్‌పల్లి మండలాల పరిధిలోని ఓటరు జాబితా సవరణకు సంబంధించి ఓటర్ల నుంచి ఏవైన అభ్యంరాలు, క్లెయిమ్‌లను ఈనెల 10వ తేదీలోపు పరిష్కరించాలని కలెక్టర్ ఎంవీరెడ్డి ఈఆర్వోలను ఆదేశించారు.ఈ మేరకు గురువారం కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి కుత్బుల్లాపూర్‌లో 15వేలు,మల్కాజ్‌గిరిలో 8వేలు,ఉప్పల్‌లో 3,300,కూకట్‌పల్లి మండలంలో 3 వేల దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందని కలెక్టర్ అన్నారు.అలాగే ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో అనుకోకుండా తొలగించిన ఓటర్ల నుంచి ఫారం-6 ద్వారా దరఖాస్తులు స్వీకరించి తిరిగి వారి పేర్లను మళ్లీ ఓటర్ల జాబితాలో చేర్చే విధంగా చర్యలు చేట్టాలని అన్నారు.ఓటర్ల జాబితా నుంచి ఇష్టానుసారంగా ఓటర్ల పేర్లను తొలగించినట్లయితే అందుకు ఈఆర్వోలు పూర్తి భాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఓటర్ల పునఃపరిశీలన ప్రక్రియపై 3 రోజుల్లోగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా 2కే,3కే,5కే రన్‌లను నిర్వహించడంతో పాటు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు.నూతనంగా నమోదైన ఓటర్లకు ఎపిక్ కార్డులు పంపిణీ చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ ధర్మారెడ్డి,ఆర్డీలోఓలు హనుమంతరెడ్డి,మధుసూదన్,తహసీల్దార్లు పలువురు పాల్గొన్నారు.





పేట్‌బషీరాబాద్: రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు రాష్ట్ర ఐటీ అండ్ పురపాలక శాఖమంత్రి కల్వకుంట్ల తారకరామారావు, భారీ నీటిపారుదల శాఖమంత్రి హరీశ్‌రావు సమక్షంలో గురువారం తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. రాజుకు మంత్రులు పూలబొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రుల సమక్షంలో రాజు కేకును కట్ చేశారు. ఇదిలా ఉండగా సీఎం కేసీఆర్ రాజుకు ఫోన్‌లో సందేశం ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ బాల్కసుమన్ తదితరులు శుభాకాంక్షలు తెలిపినట్లు రాజు తెలియజేశారు.

ప్రతి జిల్లాలో డ్రైవర్లకు శిక్షణ కేంద్రం

- డ్రైవర్ల చేతిలో ఎంతో మంది ప్రాణాలుంటాయి
- రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి
- తాండూరులో లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రారంభం



లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరు, నమస్తే తెలంగాణ: రాష్ట్రాన్ని రవాణా పరంగా ఆదర్శంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి తెలిపారు. తాండూరులో గురువారం లారీ ఓనర్స్ అసోసియేషన్‌ను ప్రారంభించిన సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో సరుకులు, ఖనిజాల రవాణా పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. అయితే రోడ్డుపై వాహనాలు నడిపే డ్రైవర్ల చేతిలో ఎంతో మంది ప్రాణాలు ఉంటాయని అన్నారు. సుశిక్షితులైన డ్రైవర్లు ఉంటేనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు ప్రతి జిల్లాలో ఐదేసి ఎకరాల స్థలం కేటాయించి ఆధునిక సామాగ్రితో డ్రైవర్లకు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఒక్కో శిక్షణా కేంద్రంలో రూ. 5 కోట్ల నిధులతో శిక్షణా పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఇప్పటికే స్థలం ఎంపిక చేశామని తెలిపారు. తాండూరు పట్టణంలో 12 ఎకరాల స్థలాన్ని లారీల పార్కింగ్ నిమిత్తం ప్రభుత్వం ద్వారా కేటాయిస్తున్నట్లు తెలిపారు. త్వరలో అన్ని సౌకర్యాలతో లారీ పార్కింగ్‌ను ఏర్పాటు చేసి ప్రారంభిస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగానే రాష్ట్రంలో అన్ని ప్రాంతాల రోడ్లను కూడా అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తున్నట్లు వెల్లడించారు. ఒక్క తాండూరు పట్టణంలోనే రూ. 200 కోట్ల వ్యయంతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో రూ. 110 కోట్ల నిధులను బైపాస్ రోడ్డుకు వెచ్చించామని, రూ. 50 కోట్ల నిధులు పట్టణంలో రోడ్ల విస్తరణకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో పట్టణంలో రోడ్ల విస్తరణకు మొదటి దశగా రూ. 25 కోట్ల నిధులు మంజూరైనాయని, త్వరలో మరో రూ. 25 కోట్లు కూడా మంజూరవుతాయని తెలిపారు. పట్టణంలోకి వెల్లే హైదరాబాద్ మార్గం– పోలీస్ స్టేషన్ చౌరస్తా మార్గాన్ని సీఎం కోటా ద్వారా మంజూరైన రూ. 7.5 కోట్ల నిధులతో సీసీ రోడ్డుగా మార్చి సుందరీకరించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గంగాధర్, విద్యా, వైద్య మౌలిక సదుపాయాల కల్పన సంస్థల చైర్మన్లు నాగేందర్‌గౌడ్, పర్యాద కృష్ణమూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత సంపత్, ఆర్‌టీఏ డైరెక్టర్ జావేద్, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భగవాన్ కరీం, కార్యదర్శి సుమీత్ గౌడ్, ముస్తఫా, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షులు అబ్దుల్‌రవూఫ్, లారీ ట్రాన్స్ పోర్టు అసోసియేషన్ అధ్యక్షుడు గోపాలకృష్ణ, అప్పు, బసిరెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

అనంతుడి సన్నిధిలో హైకోర్టు చీఫ్ జస్టిస్ సతీమణి



స్వామివారి దర్శనం చేసుకుంటున్న చీఫ్ జస్టిస్ సతీమణి కల్పన తదితరులు



దర్శనం అనంతరం ఆలయాన్ని సందర్శిస్తున్న కల్పన

వికారాబాద్ టౌన్ : గురువారం శ్రీ అనంతపద్మనాభ స్వామి వారిని ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ సతీమణి కల్పన దర్శించుకున్నారు. అనంతరం ఆమె స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతపద్మనాభ స్వామి దర్శనం అనంతరం వికారాబాద్‌కు కూత వేటు దూరంలో ఆహ్లాదకరమైన ప్రదేశంలో ఉన్న బుగ్గ రామలింగేశ్వరాలయానికి చేరుకుని ఆలయంలో ఉన్న లింగానికి పూజలు చేశారు. అనంతగిరి, బుగ్గ ఉన్న వాతావరణనాన్ని చూసి వారు మురిసిపోయారు. పచ్చని చెట్ల మధ్య ఆలయాలు ఉండటం చాలా అద్భుతంగా ఉందన్నారు. రెండు ఆలయాల్లో ఉన్న అర్చకులు ఆలయ చరిత్రను వారికి తెలిపారు. ఆమెతో పాటు పలువురు న్యాయమూర్తుల సతీమణులు ఉన్నారు.

కాంగ్రెస్‌ది ఓట్ల రాజకీయం

- ఆ పార్టీ నాయకుల మాటలు నమ్మొద్దు
- ఎన్నికలప్పుడే ప్రజల ముందు వాలుతారు
- అన్నివర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి
- 24గంటల నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా దేశానికే ఆదర్శం
- సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చాలి
- తాండూరు నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో మంత్రి మహేందర్‌రెడ్డి



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి తదితరులు



నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు

తాండూరు, నమస్తే తెలంగాణ : దేశాన్ని దోచుకు తిన్న కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలోనే ప్రజల ముందుకు వచ్చి ఓట్ల రాజకీయం చేస్తారని రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. తాండూరు నియోజకవర్గం టీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం గురువారం పట్టణంలోని ఎంపీటీ హాలులో జరిగింది. సమావేశానికి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పార్టీ పరిశీలకులు ఎమ్మెల్సీ గంగాధర్, విద్య, వైద్య మౌలిక సదుపాయాల కల్పన సంస్థల చైర్మన్లు నాగేందర్‌గౌడ్, పరియాద కృష్ణ మూర్తిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో అనేక కుంభకోణాలకు పాల్పడిన అవినీతి చరిత్ర కలిగిన కాంగ్రెస్ వచ్చే ఎన్నికల్లో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు పన్నాగాలు పన్నుతోందన్నారు. ఈ విషయాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు గుర్తించి ప్రజలకు మోసం తలపెట్టే పార్టీని తరిమికొట్టేందుకు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలన్న తపనతో వేల కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ కార్యక్రమాలకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎలాంటి హామీలు ఇవ్వకున్నా సీఎం ప్రజలకు మేలు చేకూర్చే అన్ని రకాల కార్యక్రమాలకు నిధుల కొరత లేకుండా అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ మాటలు నమ్మే స్థితిలో లేరని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపేందుకు సీఎం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నారని ప్రశంపించారు. సీఎం ముందుచూపుతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో మహబూబ్‌నగర్ జిల్లాలకు 2.8 లక్షల ఎకరాలకు త్వరలో సాగునీరు అందనుందన్నారు. రాష్ట్రంలోని రైతులకు ఏడాదికి ఎకరానికి రూ. 8 వేల పంట పెట్టుబడి నిధులు మంజూరు చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా శ్రద్ధ వహించారని పేర్కొన్నారు. మూడున్నరేండ్ల వ్యవధిలో ఎంతో వెనుకబడి ఉన్న తాండూరు నియోజకవర్గానికి రూ. 2 వేల కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి తీసుకురావడం జరిగిందన్నారు. ఇందులో రాష్ట్రంలోనే మొదటి బైపాస్ రోడ్డును మున్సిపల్ ప్రాంతమైన తాండూరుకు మంజూరు చేయించడం మన అదృష్టమని అన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసేందుకు రూ. 110 కోట్ల నిధులు వెచ్చిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే నెల రోజుల్లో తాండూరు నియోజవవర్గంలోని గ్రామాల్లో సీసీ రోడ్ల అభివృద్ధికి రూ. 15 కోట్ల నిధులు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 40 ఏండ్లకు పైగా కాంగ్రెస్, 16 ఏండ్లకు పైగా టీడీపీ ప్రభుత్వాలు పరిపాలించినా తెలంగాణ ప్రాంతం ఎంతో వెనుకబాటుకు గురైందన్నారు. తెలంగాణ వెనుకబాటు తనాన్ని గుర్తించిన సీఎం కేసీఆర్ 14ఏండ్ల పాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టారన్నారు. ఉద్యమం తెలంగాణ ప్రజలు అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉండాలన్న తపనతో చేశారని స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు 60 ఏండ్లలో చేపట్టని అభివృద్ధిని టీఆర్‌ఎస్ ప్రభుత్వం మూడున్నరేండ్ల స్వల్ప వ్యవధిలో సాధించిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు కలిపి రూ. 800 కోట్లను ఆసరా పింఛన్లుగా చెల్లిస్తే కేవలం తెలంగాణ ప్రాంతంలోని ఉమ్మడి రాష్ట్రంలోని 10 జిల్లాల వారికే 5 వేల కోట్ల నిధులను ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా రూ. 40 వేల కోట్ల నిధులను సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేయడం లేదన్నారు. బీసీల సంక్షేమానికి రూ. 13 వేల కోట్ల నిధులను వ్యయం చేస్తున్న ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉమ్మడి రాష్ట్రంలో రూ. 12వేల కోట్ల నిధులను బడ్జెట్‌లో పెట్టి రూ. 4 వేల కోట్లను మాత్రం ఖర్చు చేస్తే అదే తెలంగాణ ప్రభుత్వం 10 జిల్లాలకే రూ. 23 వేల కోట్ల నిధులను వెచ్చించి ఇప్పటికే 60 శాతం నిధులను వ్యయం చేసిందన్నారు. రాష్ట్రంలో ఒకేసారి 520 గురుకుల పాఠశాలలను పేద విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యలో భాగంగా ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వచ్చే ఏడాది చివరినాటికి రాష్ట్రంలో కోటి ఎకరాల మాగాణికి సాగునీరు అందించే లక్ష్యంతో అనేక ప్రాజెక్టుల నిర్మాణాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్సీ గంగాధర్ వెల్లడించారు. రాష్ట్ర విద్య మౌలిక సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్ నాగేందర్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలోనే తిరుగులేని నాయకుడు మన సీఎం కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో ఉద్యమం ఎగసిపడుతున్న సమయంలో కాంగ్రెస్‌లో చేరిన రేవంత్‌రెడ్డి చంద్రబాబు అడుగులకు మడుగులొత్తాడని విమర్శించారు. చంద్రబాబు మహబూబ్‌నగర్ జిల్లాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో జిల్లా నుంచి చంద్రబాబు పాదయాత్రను అడ్డుకునేందుకు ఉద్యమకారులు వెల్లగా రేవంత్‌రెడ్డి అడ్డగించారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 9 గంటల కరెంటునే అతికష్టంగా ఇవ్వగా నేడు రైతులు 24 గంటల ఉచిత కరెంటు అందించేందుకు సీఎం కేసీఆర్ పూనుకుంటే కాంగ్రెస్‌తో పాటు సీపీఐ, సీపీఎంలు రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 4600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం నేడు సీఎం కేసీఆర్ ముందుచూపుతో 14600 మెగావాట్లకు చేరుకుందన్నారు. వచ్చే స్వల్పకాలంలో రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 28 వేల మెగావాట్లకు చేరుకుంటుందన్నారు. వైద్య మౌలిక సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్ పరియాద కృష్ణమూర్తి మాట్లాడుతూ కేవలం మూడున్నరేళ్ల వ్యవధిలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు రూ. లక్షా 49 వేల కోట్ల నిధులను వ్యయం చేస్తే, సంక్షేమ రంగానికి కూడా రూ. 40 వేల కోట్ల నిధులను వ్యయం చేసిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఏ రంగంలో చూసినా అన్ని విషయాల్లో మన రాష్ట్రం అగ్రపథాన ఉందన్నారు. తాండూరు ప్రాంతంలో గనుల వల్ల కలుగుతున్న కాలుష్యం సమస్యను ఇన్నాళ్లు గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోని సందర్భంలో ప్రభుత్వం రూ. 110 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి పూనుకుందన్నారు. అలాగే జిల్లా దవాఖానాలో కాలుష్యం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను తీర్చేందుకు పల్మనాలజీ యూనిట్‌ను మంజూరు చేసిందని తెలిపారు. సమావేశం ప్రారంభంలో పార్టీ పతాకాన్ని రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ గంగాధర్, కార్పొరేషన్ల చైర్మన్లు పరియాద కృష్ణమూర్తి, నాగేందర్‌గౌడ్‌లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గాజీపూర్ నారాయణరెడ్డి, తాండూరు ఎంపీపీ లక్ష్మమ్మ, యాలాల ఎంపీపీ సాయన్నగౌడ్, తాండూరు మండల జడ్పీటీసీ రవిగౌడ్, భద్రేశ్వర దేవాలయం చైర్మన్ శెట్టిఅమిత్, హనుమాన్ ఆలయం చైర్మన్ బసన్న, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, డీసీసీబీ చైర్మన్ పెంటారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు అనంత్‌రెడ్డి, సిద్ధిరాల శ్రీనివాస్, తాండూరు పట్టణ టీఆర్‌ఎస్ అధ్యక్షులు అబ్దుల్‌రవూఫ్, మండల పార్టీ శాఖల అధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, రాందాస్, శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్లు పరిమళ, శోభారాణి, నీరజబాల్‌రెడ్డి, జుబేర్‌లాలా, అబ్దుల్‌రజాక్, పార్టీ సీనియర్ నాయకులు విజయాదేవి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.